Yuvatharam Telugu Daily

RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు

The Voice of youth

Postal Regd.No. KNL/3-77(D)/2025-2027

తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, అనంతపురం సంపుటి : 03 సంచిక : 303 పేజీలు : 08, వెల రూ. 4 రూ/ ఆదివారం 31- 05 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,



అశాంతి, అనిశ్చితి సృష్టికి కుట్రలు: ఎమ్మెల్సీ భూమిరెడ్డి

2లో

విలేఖరులు కావలెను

రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.

సంప్రదించవలసిన నెంబర్

9989924749

7013007309

# ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

- ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక కీలక శక్తి అని కొనియాడిన అమెరికా
- సింగపూర్‌లోని షాంగ్రి-లా సదస్సులో యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలు
- భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరిస్తోందని ప్రశంస
- మిత్రదేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాలని అమెరికా పిలుపు



ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక 'శక్తివంతమైన దేశం' అని, ప్రాంతీయ బలాల సమతుల్యతకు కీలకమైన శక్తిగా నిలుస్తోందని అమెరికా రక్షణ శాఖ మంత్రి మిగతా 2లో

# రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..

- రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.
- శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది.



రాజస్థాన్ రాష్ట్రంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇసుక తుపాను తీవ్ర బీభత్సం సృష్టించింది. థార్ ఎడారి నుంచి వీచిన బలమైన గాలుల కారణంగా ఆకాశమంతా ఇసుక రేణువులు కమ్ముకొని, మిగతా 2లో

### సమసిపోయిన వివాదాన్ని మళ్లీ రెచ్చగొడితే వారికే నష్టం..

## సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించుకోవాలి




- కూటమిని విడగొట్టేందుకే నీచ రాజకీయాలు..
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెనుక రాజకీయ కుట్ర.. తెలంగాణ నేతల హెచ్చరికలకు భయపడేది లేదు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్
- ఏపీ ప్రగతిని చూసి ఓర్వలేకే కంటగింపు.. భీమవరం మీడియా సమావేశంలో తెలంగాణ పరిణామాలపై స్పందించిన బీజేపీ అధ్యక్షులు మాధవ్

భీమవరం : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పైన తెలంగాణలో జరుగుతున్న ఆందోళనల వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని, పొరుగు రాష్ట్రానికి చెందిన కొందరు చేస్తున్న హెచ్చరికలకు ఇక్కడ ఎవరూ భయపడే ప్రసక్తే లేదని బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ స్పష్టం చేశారు. మిగతా 2లో

### వాళ్ల వల్లే కాలేదు..

# వీళ్లతో అవుతుందా?


**మహానాడు విజయవంతం..**

**నేతలు, కార్యకర్తలకు సీఎం చంద్రబాబు అభినందనలు**

**పార్టీ నేతలతో సీఎం చంద్రబాబు నాయుడు భేటీ**

**ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి**

- హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
- పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.
- తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు.
- మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.
- 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి.



హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు విజయంపై టీడీపీ జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌చార్జ్‌లు, ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నిర్వహించిన ఈ సమావేశంలో మహానాడు కార్యక్రమం మిగతా 2లో

### మే 31 నుంచి ధవళేశ్వరం

# కాలువలకు నీటి విడుదల

ఖరీఫ్ సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు: మంత్రి కందుల దుర్గేష్!

మే 31 నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీరు విడుదల చేయాలని నిర్ణయం

సాగునీటికి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామన్న దుర్గేష్

నాట్లు వేసుకునేందుకు రైతులు సిద్ధం కావాలని సూచన



తూర్పుగోదావరి జిల్లా: నీటిపారుదల సలహా మండలి సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి మిగతా 2లో

### మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు



- సీయూఈటీ యూజీ 2026 పరీక్షలో సాంకేతిక లోపం
- పలు కేంద్రాల్లో రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభం
- సమస్యను పరిష్కరించామని, అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ప్రకటన
- విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారంటూ కేంద్రంపై రాహుల్ గాంధీ ఆగ్రహం

దేశవ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఇవాళ కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ మిగతా 2లో

### 'కాంగ్రెస్‌తో చంద్రబాబు

# హాట్ రాజకీయాలు చేస్తున్నారు'

**చంద్రబాబు వైఖరిని బీజేపీ బాగా అబ్జర్వ్ చేస్తుంది.**

- మోసపూరిత రాజకీయాలు చేయడంలో చంద్రబాబు నెంబర్ వన్ అని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు.
- బహిరంగంగా బీజేపీతో ఉంటూ తెరచాటున కాంగ్రెస్‌తో ఉంటున్నారని అంబటి విమర్శించారు



మోసపూరిత రాజకీయాలు చేయడంలో చంద్రబాబు నెంబర్ వన్ అని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు. మిగతా 2లో

### ఆర్టీసీని ప్రైవేటీకరించే

# ఆలోచన ప్రభుత్వానికి లేదు

**ఏపీఎస్ఆర్టీసీని ప్రైవేటీకరించబోతున్నారంటూ ప్రచారం**

- నిరసనలకు దిగిన ఎంప్లాయీస్ యూనియన్
- ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదన్న రాంప్రసాద్ రెడ్డి
- ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ కాబోతోందంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే.



ఆంధ్రప్రదేశ్‌లో ఏపీఎస్ఆర్టీసీ ప్రైవేటీకరణ కాబోతోందంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. మిగతా 2లో

## స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్రలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక కార్యక్రమాలు




- స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
- ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో కలిసి కాఫీ తాగారు.

స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో మిగతా 2లో

### జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను

# సందర్శించిన పవన్ కళ్యాణ్

**నాయుడుపేటలోని జిందాల్ ప్లాంట్‌లో చెత్త నుంచి విద్యుత్ తయారీ**

**ఉత్పత్తి, వ్యయం తదితర వివరాలను తెలుసుకున్న పవన్ కళ్యాణ్**

**కాకినాడ జిందాల్ ప్లాంట్ పై ఆరా తీసిన డిప్యూటీ సీఎం**

- ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే) ప్లాంట్‌ను సందర్శించారు.
- ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు
- ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవుతున్న వ్యయం, ప్లాంట్ రోజువారీ నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు.
- ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఎంత? అలాగే యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలు ఏంటి? అనే అంశాలను ప్లాంట్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరంగా వివరించారు.
- ఈ పర్యటనలో కాకినాడలో నిర్మిస్తున్న జిందాల్ ప్లాంట్ ఆలస్యంపై పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు.



ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నెల్లూరు జిల్లా నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్ తయారుచేసే) ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్ నిర్వహణ, విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియను ఆయన నిశితంగా పరిశీలించారు.ప్లాంట్ ప్రతినిధులతో మాట్లాడిన పవన్ కళ్యాణ్.. చెత్త నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేయడానికి అవుతున్న వ్యయం, ప్లాంట్ రోజువారీ నిర్వహణ వివరాలను మిగతా 2లో

## "అందుకే చంద్రబాబు పాత కథనే మళ్లీ తెరమీదకు తెచ్చారు"



- చంద్రబాబు నాయుడు ఈ రెండేళ్లలో ఏపీని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చెప్పారు.
- సంపద సృష్టించి దాన్ని పేద ప్రజలకు పంచుతానన్న మాట గాలిమాటగా మిగిలిపోయిందని విమర్శించారు.

చంద్రబాబు నాయుడు ఈ రెండేళ్లలో ఏపీని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి చెప్పారు. సంపద సృష్టించి మిగతా 2లో

# ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

పీట్ హెగ్సెత్ ప్రశంసించారు. సింగపూర్‌లో శనివారం జరిగిన 'షాంగ్రి-లా డైలాగ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఆసియాలోనే అతిపెద్ద రక్షణ, భద్రతా వేదిక అయిన ఈ సదస్సులో హెగ్సెత్ మాట్లాడుతూ, భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరించుకుంటోందని అన్నారు. "ఉన్నత స్థాయి సైనిక కార్యకలాపాలను నిర్వహించేందుకు భారత్ భారీ పారిశ్రామిక, లాజిస్టిక్స్ సామర్థ్యాలను నిర్మించుకుంటోంది. దక్షిణాసియాలో, ప్రాంతీయ సమతుల్యతను కాపాడటంలో భారత్ ఒక కీలక శక్తి. శక్తివంతమైన భారత్ తన సొంత ప్రయోజనాల కోసం పనిచేయడంతో పాటు, ఈ ప్రాంతంలో బలాల సమతుల్యతను కాపాడాలనే మా ఉమ్మడి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళుతోంది" అని ఆయన స్పష్టం చేశారు.అమెరికా-భారత్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారాన్ని, ముఖ్యంగా సైనిక సామర్థ్యాలను పెంచేందుకు ఉద్దేశించిన సంయుక్త కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ఆందోళన వ్యక్తం చేసిన హెగ్సెత్, మిత్రదేశాలు భద్రతా బాధ్యతల్లో మరింత పాలుపంచుకోవాలని, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని దేశాలు తమ జీడీపీలో 3.5 శాతం రక్షణకు కేటాయించాలని ఆయన సూచించారు.ఇరాన్ వంటి ఇతర అంతర్జాతీయ అంశాలపై దృష్టి సారించినప్పటికీ, ఇండో-పసిఫిక్ ప్రాంతంపై అమెరికాకు ఉన్న ప్రాధాన్యం తగ్గలేదని ఆయన స్పష్టం చేశారు. 2025లో భారత్-అమెరికా దేశాల మధ్య కుదిరిన పదేళ్ల రక్షణ ఒప్పందం పునాదిగా ఈ సహకారం మరింత బలపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాజస్థాన్‌లో ఇసుక తుపాను బీభత్సం..

పగటిపూటే ఒక్కసారిగా చీకట్లు ముసురుకోవడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ముఖ్యంగా పశ్చిమ రాజస్థాన్‌లోని చురు, బీకనీర్, హనుమాన్‌గఢ్, గంగానగర్ జిల్లాలపై ఈ తుపాను ప్రభావం తీవ్రంగా చూపింది. చురూ పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు యావత్ ప్రాంతాన్నీ చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లాడుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉపశమనం కలిగించినప్పటికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతావరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతావరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షిస్తోంది. జైపూర్‌లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తరహా ఇసుక తుఫానులు, ఈదురు గాలులతో కూడిన వాతావరణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# సమసిపోయిన వివాదాన్ని మళ్లీ రెచ్చగొడితే వారికే నష్టం.. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచించుకోవాలి

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం విచ్చేసిన ఆయన శనివారం స్థానిక మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణలో పవన్ కళ్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న తాజా రాజకీయ పరిణామాలపై విలేకరులు ఆయన దృష్టికి తీసుకురావడంతో దానిపై ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో చీణూ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని, ఈ ప్రగతిని చూసి ఓర్వలేకే కొందరు కుట్రదారులు కంటగింపుతో వ్యవహరిస్తున్నారని మాధవ్ మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమికి నష్టం కలిగించాలనే పక్కా ప్రణాళికతోనే ఈ నీచ రాజకీయాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ఎలాగైనా సరే ఏపీలో అత్యంత పటిష్టంగా ఉన్న కూటమిని విడగొట్టాలనే దురాలోచనతోనే తెలంగాణ వేదికగా ఈ కుట్రలను ప్రోత్సహిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ఎవరైనా, ఎక్కడికైనా స్వేచ్ఛగా తిరగొచ్చని.. అలాంటప్పుడు పర్యటనలను అడ్డుకుంటామంటూ హెచ్చరికలు చేయడం తగదన్నారు. ?ఒక రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా ఉన్న ఉన్నత స్థాయి వ్యక్తి చిత్రపటాన్ని అవమానించడం అత్యంత హేయమైన చర్య అని పి.వి.ఎన్. మాధవ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికే సమసిపోయిన ఒక వివాదాన్ని మళ్లీ కావాలనే రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, ఇలాంటి దిగజారుడు సంస్కృతి ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదని హితవు పలికారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు అక్కడి నేతలు కూడా ఈ తరహా పరిణామాలపై పునరాలోచించుకోవాలని, లేనిపక్షంలో ఇవి వారికే తీవ్ర నష్టం కలిగిస్తాయని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ.. రెండు రాష్ట్రాల సమాన ప్రగతిని కాంక్షించేది కేవలం బీజేపీ, కూటమి ప్రభుత్వాలు మాత్రమేనని గుర్తుచేసిన మాధవ్, తెలంగాణ నేతలు అసంబద్ధ ప్రేలాపనలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.

# మోదీ 'విశ్వగురు' అంటుంటారు కానీ ఒక్క పరీక్షను సరిగ్గా నిర్వహించడం లేదు

(సీయూఈటీ యూజీ) 2026 పరీక్షలో సాంకేతిక లోపం తలెత్తింది. దీనివల్ల రెండో షిఫ్ట్ పరీక్ష ఆలస్యంగా ప్రారంభమైంది. ఈ సమస్యను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ధృవీకరించింది. ఇంతకుముందు నీట్ (యూజీ) పరీక్ష లీకైంది. ఈ నేపథ్యంలో లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. దేశాన్ని విశ్వగురువుగా మారుస్తున్నామని ప్రధాని చెబుతుంటారని, కానీ కనీసం ఒక్క పరీక్షను కూడా సజావుగా నిర్వహించడం లేదని విమర్శించారు.సర్వర్ లోపం కారణంగా కొన్ని పరీక్ష కేంద్రాల్లో మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన పరీక్షను సాయంత్రం 4 గంటలకు ప్రారంభించారు. విద్యార్థులను మధ్యాహ్నం 2:30 గంటల నుంచి కేంద్రాల్లోకి అనుమతించారు. సాంకేతిక సమస్యను పరిష్కరించామని, పరీక్ష సమయం కోల్పోయిన విద్యార్థులకు నష్టపరిహారంగా అదనపు సమయం ఇస్తామని ఎన్టీఏ ఒక ప్రకటనలో తెలిపింది.ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమ వేదికగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో జరిగిన ఇతర పరీక్షల వైఫల్యాలను ప్రస్తావిస్తూ, "నీట్, సీబీఎస్ఈ, ఎస్సెస్సీ, ఈరోజు సీయూఈటీ. నాలుగు పరీక్షలు. కోటి మంది విద్యార్థులు. కానీ ఒక్కదాన్నీ నిజాయితీగా నిర్వహించలేకపోయారు" అని ఆయన ఆరోపించారు.భారత్‌ను 'విశ్వగురువు'గా మారుస్తున్నామని చెబుతూనే, మరోవైపు ప్రభుత్వం విద్యా వ్యవస్థను నాశనం చేస్తోందని రాహుల్ మండిపడ్డారు. దేశంలో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న జాతీయస్థాయి పరీక్షల నిర్వహణలో పదేపదే తలెత్తుతున్న సమస్యలు, పారదర్శకత లోపంపై ఈ ఘటన మరోసారి ఆందోళనలను రేకెత్తించింది.

# స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్రలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక కార్యక్రమాలు

కలిసి కాఫీ తాగారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా మంత్రి స్కూటర్‌పై కార్యక్రమ స్థలానికి చేరుకోవడం ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలను సిద్ధం చేసినట్లు మంత్రి తెలిపారు. ఇందులో 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100గావీణూ కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి, రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

# "అందుకే చంద్రబాబు పాత కథనే మళ్లీ తెరమీదకు తెచ్చారు"

దాన్ని పేద ప్రజలకు పంచుతానన్న మాట గాలిమాటగా మిగిలిపోయిందని విమర్శించారు. రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి శనివారం వైఎస్సార్ జిల్లాలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. "ఈ ప్రభుత్వ వైఫల్యాలపై మా అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున జూన్ 4 నుంచి నిరసన కార్యక్రమాలు ప్రకటించారు. ఈ తరుణంలో ప్రజల దృష్టిని మరల్చడానికి చంద్రబాబు మళ్లీ డైవర్షన్ పాలిటిక్స్ తెరమీదకు తెచ్చారు. దీనిలో భాగంగానే పాత కథనే.. మళ్లీ లిక్కర్ స్కాం అంటూ తెరమీదకు తెచ్చారు. వైఎస్ జగన్‌ను నేర చరిత్ర కలిగిన వ్యక్తిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారు.అసలే స్కామే లేనిచోట స్కాం అంటారు.. సంబంధం లేని వారినందరినీ అందరినీ ఇబ్బంది పెడుతున్నారు. అసలు ఏ ఆధారం లేకపోయినా చంద్రబాబు నియమించిన సిట్ ఏదో ఒక విధంగా మావాళ్లను ముద్దాయిలుగా చూపించి జైలుకు పంపింది. మిథున్‌రెడ్డి, ధనుంజయ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, రాజ్ కసిరెడ్డి అందరికీ బెయిల్ వచ్చింది. చంద్రబాబు నమ్మదగిన మిత్రుడు కాదని, ఇన్‌స్టాంట్ కాఫీ లాంటివాడేనని పవన్ కల్యాణ్‌కు అమిత్ షా స్పష్టంగా చెప్పారు.

# అశాంతి, అనిశ్చితి సృష్టికి కుట్రలు: ఎమ్మెల్సీ భూమిరెడ్డి

'సీఎం పదవి నుంచి దిగిపోయిన మొదటి రోజు నుంచే జగన్‌రెడ్డి రాష్ట్రంలో అశాంతి, అనిశ్చితి సృష్టించాలని కుట్రలు పన్నుతున్నారు. మళ్లీ ఎప్పుడు అధికారంలోకి వచ్చి దోపిడీలు చేయాలా అనే ఆలోచనతోనే జగన్ బతుకుతున్నారు' అని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. '16347 మంది ఉపాధ్యాయుల నియామకాలు పూర్తయి అందరూ ఉద్యోగాలు చేసుకుంటుంటే జగన్‌కి ఇప్పుడు డీఎస్సీలో అక్రమాలు జరిగాయని గుర్తుకు రావడం విడ్డూరంగా ఉంది. కేవలం కుట్రపూరిత ఆలోచనతోనే జగన్ ఈ ఆరోపణలు చేస్తున్నారు. జగన్ రెడ్డి తండ్రి వైఎస్సార్ సీఎంగా ఉన్న సమయంలో 2006లో డీఎస్సీ నిర్వహించారు.

# వాళ్ల వల్లే కాలేదు.. వీళ్లతో అవుతుందా?

నిర్వహణ, పార్టీ భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. తొలిసారిగా హైబ్రిడ్ విధానంలో నిర్వహించిన మహానాడు ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. మహానాడును సమర్థవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నేతలు, కార్యకర్తలు, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణ టీడీపీ సీనియర్ నేత బక్కని నర్సింహులు చేసిన కొన్ని వ్యాఖ్యలు సరికావు. ఎంతో చరిత్ర, నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. తెలుగువారు ఎక్కడ ఉన్నా తెలుగుజాతి ఒక్కటే.. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడకూడదు. టీడీపీ పుట్టిందే తెలంగాణ గడ్డపై, తెలంగాణలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉంది. టీడీపీ ఆవిర్భావం తర్వాత తెలంగాణలో సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు పడ్డాయి. తెలంగాణలో ఉత్సాహంగా మహానాడు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. మహానాడులో ఆమోదించిన 33% మహిళా రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి' అని అన్నారు.సీఎం చంద్రబాబు నాయుడు పార్టీ నేతలతో టీడీపీ కేంద్ర కార్యాలయమైన ఎన్టీఆర్ భవన్లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు తమకు రాజ్యసభ అవకాశం కల్పించాలని కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్ రావు, రెడ్డప్పగారి శ్రీనివాస్ రెడ్డి చంద్రబాబును కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు సీఎం.. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నేతలతో సమావేశమై తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు.రాజ్యసభ స్థానాలతో పాటు, ఇటీవల ముగిసిన పార్టీ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం 'మహానాడు' తదుపరి కార్యాచరణ, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మరియు ప్రతిపక్ష వైఎస్సార్‌సీపీ విమర్శలను తిప్పికొట్టే వ్యూహాలపై అందుబాటులో ఉన్న నేతలతో చంద్రబాబు చర్చించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, కూటమి నేతలతో చర్చించిన తర్వాతే రాజ్యసభ అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తామని చంద్రబాబు ఆశావహులకు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది.ఆయుధాలు పట్టిన నక్సలైట్లే గన్ ద్వారా రాజ్యాధికారాన్ని సాధించలేకపోయారని, అలాంటిది వీళ్లు గొడ్డళ్లతో రాజకీయాలు చేస్తూ ఎలా నెగ్గుకురాగలరని సీఎం చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు. ఎన్టీఆర్ భవన్ లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ హత్య రాజకీయాలు చేసిన వాళ్లు రాష్ట్రాన్ని ఏలవచ్చు కానీ, బాధితులు మాత్రం జిల్లా రాజకీయాలు కూడా చేయకూడదనే విచిత్రమైన సిద్ధాంతాన్ని వైసీపీ వాళ్లు నమ్ముతున్నారని ఆయన విమర్శించారు. నేటి తరం యువతకు కూడా వీరి ఫ్యాక్షనిజం, కుట్రల గురించిన పూర్తి విషయాలు ఇప్పుడు స్పష్టంగా అర్థమవుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో ఆయన కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో పూర్తి న్యాయం ఉందని చంద్రబాబు మద్దతుగా నిలిచారు. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు కూతురిగా ఆమెకు ఖచ్చితంగా ఉంటుందని, సునీత ఒంటరిగా చేసిన ఈ న్యాయపోరాటం వల్లే నేటికీ ఆ కేసు సజీవంగా ఉందన్నారు. బాధితులకు అండగా ఉంటూ, ఇలాంటి ఘోరాలకు పాల్పడిన వారిని ప్రజాక్షేత్రంలో ఎండగట్టడం అందరి బాధ్యతని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.ఆంధ్రప్రదేశ్‌లో 'సైకో' అనే పదం కంటే 'గొడ్డలి పార్టీ' అనే అంశాన్నే ప్రజలు బలంగా గుర్తించారని, ఈ నిజాలు బయటపడే కొద్దీ అవతలి వైపు ఫ్రస్ట్రేషన్ పెరిగిపోతోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వైఎస్ కుటుంబానికి సంబంధించిన కొన్ని అరాచకాలు ఇప్పుడు వెలుగులోకి వస్తుండటం చూసి తానే ఆశ్చర్యపోతున్నానని అన్నారు. మూడు దశాబ్దాల క్రితమే కడప జిల్లాలోని పాలెగాళ్ల రాజ్యంపై వచ్చిన పుస్తకాన్ని ఇప్పుడు సమాజం మొత్తం చదువుతోందని, ఇలాంటి హింసాత్మక ప్రవృత్తి గలవారు ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు."డిజిటల్ అరెస్ట్ పేరుతో ఫోన్లు చేసి ప్రజలను భయపెడుతూ డబ్బులు దోచుకునే వారే అరెస్ట్ కావాలి. ఆ దిశగా కఠిన చర్యలు తీసుకోవాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు శాఖను ఆదేశించారు. ఏళ్ల తరబడి కష్టపడి దాచుకున్న సొమ్మును సైబర్ నేరగాళ్లు దోచుకుంటుంటే కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, ఈ పరిస్థితిని అరికట్టాలని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సైబర్ నేర రహితంగా మార్చడమే లక్ష్యమని, ఏపీ ప్రజలను మోసం చేస్తే తప్పించుకోలేమనే భయం నేరగాళ్లకు కలగాలని ఆయన హెచ్చరించారు. సచివాలయంలో సైబర్ నేరాల కట్టడిపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో సైబర్ నేరాలను సమూలంగా నిర్మూలించేందుకు పోలీసు శాఖ 'ఏపీ సైబర్ గార్డ్' పేరుతో ఒక సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేస్తోంది. దీనికి సంబంధించిన కార్యాచరణను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ముఖ్యమంత్రికి వివరించారు. ఆరు స్తంభాల (6 పిల్లర్స్) ఆధారంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా సైబర్ వార్ రూం, 1930 కాల్ సెంటర్ డాష్‌బోర్డ్, టెక్నాలజీ-ఏఐ వినియోగం, పోలీసులకు శిక్షణ, 3-టైర్ ఆర్కిటెక్చర్, ప్రజా చైతన్యం వంటివి ఉంటాయని పేర్కొన్నారు.మంగళగిరిలోని 'ప్రభల టెక్ పార్క్'లో అత్యాధునిక సదుపాయాలతో రాష్ట్రస్థాయి సైబర్ వార్ రూం ఏర్పాటు చేస్తున్నామని, ఇది 30 రోజుల్లో అందుబాటులోకి వస్తుందని డీజీపీ తెలిపారు. సైబర్ మోసంపై ఫిర్యాదు అందిన వెంటనే 'జీరో ఎఫ్ఐఆర్' నమోదు చేసి, గోల్డెన్ అవర్ టైంలో స్పందించి బాధితుల డబ్బు బదిలీ కాకుండా చూడాలని సీఎం సూచించారు. ఇందుకు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.పోలీసు పెట్రోలింగ్ తరహాలోనే 'సైబర్ పెట్రోలింగ్' కూడా నిరంతరం జరగాలని చంద్రబాబు అన్నారు. నేరం జరగకముందే ప్రజలను అప్రమత్తం చేయడంపై దృష్టి పెట్టాలని, ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న మోసాలపై వారికి అవగాహన కల్పించాలని చెప్పారు. ఆర్బీఐ, ప్రముఖ బ్యాంకులతో కలిసి వీబశ్రీవనబత్‌వతీ:ూ× వంటి టెక్నాలజీలను వాడతామని, ఏడాదిలో 500 మంది పోలీసు అధికారులకు శిక్షణ ఇస్తామని డీజీపీ వివరించారు. 28 జిల్లాల్లో సైబర్ యూనిట్లు, 4 ప్రాంతీయ హబ్‌లు ఏర్పాటు చేసి నేరాలకు అడ్డుకట్ట వేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సైబర్ నేరాల నియంత్రణలో ఏపీ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలని సీఎం ఆకాంక్షించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను సందర్శించిన పవన్ కల్యాణ్

అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఇక్కడ ఉత్పత్తి అవుతున్న విద్యుత్ ఎంత? అలాగే యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలు ఏంటి? అనే అంశాలను ప్లాంట్ ప్రతినిధులు ఉపముఖ్యమంత్రికి వివరంగా వివరించారు. ఈ పర్యటనలో కాకినాడలో నిర్మిస్తున్న జిందాల్ ప్లాంట్ ఆలస్యంపై పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇంకా ఎందుకు వినియోగంలోకి రాలేదని ఆయన ప్రశ్నించగా... రాబోయే నవంబరు లోపు ఆ ప్లాంట్‌ను కూడా పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని జిందాల్ ప్రతినిధులు డిప్యూటీ సీఎంకు హామీ ఇచ్చారు.పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా.. ఇటువంటి విద్యుత్ ప్లాంట్ల వల్ల పరిసర ప్రాంతాల్లో కాలుష్యం ఏ మేరకు పెరుగుతోంది, దాన్ని అదుపు చేయడానికి తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటనే దానిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. దీనిపై జిందాల్ ప్రతినిధులు స్పందిస్తూ.. కాలుష్య నియంత్రణ మండలి ఏడాదికి నాలుగుసార్లు ప్లాంట్‌ను పరిశీలించి నివేదిక ఇస్తోందని ఉపముఖ్యమంత్రికి వివరించారు.

పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ప్లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు ఈ సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మరోవైపు.. ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు. సింగపూర్‌లో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 2.8 శాతం కేవలం ఇలాంటి చెత్త ప్లాంట్ల నుంచే లభిస్తోందని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ గ్రిడ్‌తో ఈ వ్యర్థ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల అనుసంధానం చాలా అద్భుతంగా ఉందని అధికారులు ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా వృథా శాతం అత్యంత తక్కువగా ఉండటం విశేషమని డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా ప్లాంట్ అధికారులు తెలియజేశారు.జిందాల్ ప్లాంట్ ఏర్పాటు వ్యయం, నిర్వహణ తీరుపై ప్లాంట్ ప్రతినిధులను, అధికారులను రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, యూనిట్ విక్రయ ఛార్జీల వివరాలను ఆయనకు ప్రతినిధులు వివరించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇప్పటివరకు ఎందుకు వినియోగంలోకి రాలేదని పవన్ ప్రశ్నించారు. రాబోయే నవంబర్ నాటికి ఈ ప్లాంట్ అందుబాటులోకి వస్తుందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.నదుల్లో కాలుష్యాన్ని తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టమైన ప్రణాళికలతో రావాలని అధికారులను పవన్ కళ్యాణ్ ఆదేశించారు. విద్యుత్ ప్లాంట్ల వల్ల ఏర్పడే కాలుష్యంపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆయన కోరారు. కాలుష్య నియంత్రణకు సంబంధించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (గాజీడీ) ఏడాదికి నాలుగుసార్లు నివేదికలు ఇస్తోందని జిందాల్ ప్రతినిధులు వివరించారు. ఇదే విధానాన్ని ఆంధ్రా పేపర్ మిల్లులో ఎందుకు పాటించడం లేదని అధికారులను పవన్ నిలదీశారు.కాలుష్య నియంత్రణ నిబంధనల అమలులో పారదర్శకత ఉండాలని, పర్యావరణ పరిరక్షణకు అన్ని పరిశ్రమలు కట్టుబడి ఉండాలని ఈ సమీక్షలో పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్లాంట్ల నిర్వహణతో పాటు స్థానిక పర్యావరణానికి ఎలాంటి హాని కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని పవన్ కళ్యాణ్ సూచించారు.మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు.

# 'కాంగ్రెస్‌తో చంద్రబాబు హాట్ రాజకీయాలు చేస్తున్నారు'

బహిరంగంగా బీజేపీతో ఉంటూ తెరచాటున కాంగ్రెస్‌తో ఉంటున్నారని అంబటి విమర్శించారు. కాంగ్రెస్‌తో చంద్రబాబు హాట్ రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు అంబటి. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి మాట్లాడిన అంబటి.. బీజేపీని చంద్రబాబు తన రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహాన్ని కాంగ్రెస్ సీఎం ఆవిష్కరించడం సిగ్గుచేటు. కాంగ్రెస్ సీఎంకి టీడీపీ కార్యకర్తలు స్వాగతం పలికారు. ఏపీలో చంద్రబాబుకు కాంగ్రెస్ పార్టీ బీ టీమ్. తెలంగాణలో కాంగ్రెస్‌కు టీడీపీ బీ టీమ్. ఇలాంటి అనైతిక రాజకీయాలు చేయడంలో చంద్రబాబు దిట్ట. చంద్రబాబు వైఖరిని బీజేపీ బాగా అబ్జర్వ్ చేస్తుంది. రాజ్యసభలో బీజేపీకి సీటు ఇవ్వనని చంద్రబాబు అనటం అందుకు సంకేతం. చీరలిచ్చి మహిళలను మహానాడుకు తీసుకెళ్లారు. డబ్బులిచ్చి జనాన్ని తీసుకెళ్లారంటే టీడీపీ పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మహానాడులో చంద్రబాబును 25%, లోకేష్ ను 75% పొగిడారు. మెగా డీఎస్సీ పేరుతో పోస్టులు అమ్ముకున్న వ్యక్తి నారా లోకేష్. అసలు టీడీపీ పెట్టినప్పుడు చంద్రబాబు కాంగ్రెస్‌లో ఉన్నారు. కాంగ్రెస్‌ను వెన్నుపోటు పొడిచి టీడీపీలో చేరారు. తర్వాత ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్నారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి, నారా రామ్మూర్తి నాయుడుని కూడా రాజకీయాల కోసం వాడుకున్న నీచ చరిత్ర చంద్రబాబుది. జూనియర్ ఎన్టీఆర్, బాలకృష్ణ, హరికృష్ణలను కూడా తొక్కేసిన దుర్మార్గుడు చంద్రబాబు. ఇంతకుమించిన వెన్నుపోటుదారుడు ఇంకెవరైనా ఉన్నారా?, అలాంటి వ్యక్తికి జగన్ మీద విమర్శలు చేసే అర్హత లేదు. అప్పట్లో మోదీని దూషించి ఇప్పుడు వంగి వంగి నమస్కారాలు పెడుతున్నారు. కేఏన్నార్ మీద ఎల్లోమీడియా నీచపు రాతలు రాస్తోంది. చంద్రబాబు ఆస్తి రెండు ఎకరాల నుండి లక్షల కోట్లు ఎలా సంపాదించారు?, సైకిల్ మీద తిరిగే ఆంధ్రజ్యోతి రాధాకృష్ణకు ఇప్పుడు వేల కోట్ల ఆస్తులు ఎక్కడవి?, పచ్చళ్లు అమ్ముకునే రామోజీ, కిరణ్ లకు ఇప్పుడు వేల కోట్ల ఆస్తి ఎలా వచ్చింది?, వైఎస్ఆర్ సీపీని తొక్కేయటం ఎవరితరం కాదు. మా ఇంటి మీద దాడి, విధ్వంసం చేసిన వారిని ఇప్పటికీ ఎందుకు అరెస్టు చేయలేదు?, త్వరలోనే మళ్ళీ నా పోరాటం ప్రారంభిస్తా. మా ఇంటి నుంచి డీజీపీ ఆఫీసు వరకు ర్యాలీగా వస్తా. 29 కిలోమీటర్లు 'వినతి పాదయాత్ర' చేస్తా' అని పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ఈరోజు రాష్ట్ర సచివాలయంలో మొదటిసారిగా సమావేశమైంది. కేకే అధ్యక్షతన కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ఎం.కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్.రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి, సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు.

# ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదు

ప్రైవేటీకరణ వార్తల నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ నిరసనలు చేపట్టింది. ఈ నిరసనల్లో వైసీపీ కూడా పాల్గొంది. మరోవైపు, ఈ ప్రచారంపై రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టమైన క్లారిటీ ఇచ్చారు. ఆర్టీసీని ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఏపీఎస్‌ఆర్టీసీ ఆర్థికంగా నిలకడగా ఉందని, సంస్థకు రూ. 30 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అంతేకాకుండా, ఆర్టీసీ ప్రయాణ ఛార్జీలను పెంచే ఉద్దేశం కూడా లేదని ప్రయాణికులకు తీపి కబురు చెప్పారు.సంస్థను మరింత ఆధునికీకరించేందుకు త్వరలోనే కొత్తగా 2,500 ఎలక్ట్రిక్, 500 సీఎన్జీ బస్సులను ప్రవేశపెట్టబోతున్నట్లు మంత్రి ప్రకటించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడంతో పాటు, కార్మికుల సమస్యలన్నింటినీ రెండేళ్లుగా పరిష్కరిస్తూ వస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో ఖాళీగా ఉన్న అవసరమైన ఉద్యోగాలను కూడా త్వరలోనే భర్తీ చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారుఏపీఎస్‌ఆర్టీసీ ప్రైవేటీకరణకాబోతోందని కొద్దిరోజులుగా రాష్ట్రంలో ప్రచారం జరుగుతోంది. మరోవైపు ఆర్టీసీ కార్మికులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టింది. వీరికి మద్దతుగా నిరసనల్లో వైసీపీ నేతలు సైతం పాల్గొన్నారు. ఆర్టీసీపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తప్పుబట్టడారు.ఈ నేపథ్యంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. గుంటూరులో ఆయన మాట్లాడతూ ఆర్టీసీని ప్రైవేటీకరించమని స్పష్టం చేశారు. త్వరలోనే 2500 ఈవీ, 500 సీఎన్జీ బస్సులు రాబోతున్నాయని చెప్పారు. ఆర్టీసీ ఛార్జీలను పెంచే ఆలోచనన లేదన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఆర్థికంగా బాగుందని తెలిపారు. రూ. 30 వేల కోట్ల ఆస్తున్నాయని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఏపీఎస్ ఆర్టీసీలో చాలా సమస్యలు పరిష్కరించామని రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేయడం కూడా జరిగిందన్నారు. రెండేళ్లలుగా ఆర్టీసీ కార్మికులకు కావాల్సిన అన్ని సమస్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ఆర్టీసీలో అవసరమైన ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారి పదవి విరమణ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదనపు కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, జడ్పీ సీఈఓలు, ఐఏఎస్ అధికారులకు డీఈఓ బాధ్యతలు అప్పగించడం వల్ల వారు విద్య పై పూర్తిస్థాయిలో దృష్టి సారించ లేకపోతున్నట్లు చెప్పారు. తక్షణమే రెగ్యులర్ డీఈఓలను నియమించాలని డిమాండ్ ఛేశారు.

# మే 31 నుంచి ధవళేశ్వరం కాలువలకు నీటి విడుదల

కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ.148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు.ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు నీటిపారుదల సలహా మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బలరామకృష్ణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సాగునీరు అందించేందుకు కాలువలు తెరిచే తేదీలు, నీటి పంపిణీ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మే 31వ తేదీ నుంచి ధవళేశ్వరం బ్యారేజీ నుంచి కాలువలకు నీటిని విడుదల చేయాలని నిర్ణయించినట్లు కందుల దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం కాలువల మరమ్మతు పనులు కొనసాగుతున్నందున, పరిస్థితిని బట్టి దశలవారీగా వివిధ కాలువలకు నీటిని విడుదల చేస్తామని చెప్పారు. రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ధవళేశ్వరం బ్యారేజీ గేట్ల మరమ్మతుల కోసం రూ. 148 కోట్లు విడుదల చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సమావేశంలో తీర్మానం చేసినట్లు మంత్రి వెల్లడించారు. అలాగే గోదావరి నది కాలుష్య నివారణ కోసం రూ.100 కోట్లు మంజూరు చేసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కి ధన్యవాదాలు తెలుపుతూ మరో తీర్మానం ఆమోదించినట్లు చెప్పారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తుగా నాట్లు వేసుకునేందుకు సిద్ధం కావాలని మంత్రి సూచించారు.ఎక్కువ ధాన్యాన్ని సేకరిస్తోందని స్పష్టం చేశారు. 52.24 లక్షల మెట్రిక్ టన్నుల ఒప్పందానికి గాను, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించగలిగిందని గణాంకాలను వెల్లడించారు.ఇక్కడ పండే నాణ్యమైన సన్న బియ్యాన్ని ఎక్కువ ధరకు ఇతర రాష్ట్రాలకు అమ్ముకుంటూ, పేద ప్రజలకు మాత్రం ఇతర రాష్ట్రాల నుండి తెచ్చిన నాసిరకం బియ్యాన్ని పంపిణీ చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కేవలం కమీషన్లు, భూ దందాలపైనే శ్రద్ధ పెడుతూ, రైతుల ఉసురు పోసుకుంటున్నాయని కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.ధాన్యం సేకరణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే అని కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ధాన్యం తీసుకోదన్నారు. ఇవాళ హైదరాబాద్?లో మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వ తీరు వల్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారని మీకు చేతగాక కేంద్రంపై విమర్శలా అని ప్రశ్నించారు.

# సర్వే ప్రక్రియలో అప్రమత్తంగా ఉండాలి

ఎస్వీ మోహన్ రెడ్డి.





కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ : ఓటర్ల జాబితా పునఃపరిశీలన (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ -సర్వే ) కార్యక్రమంలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా వ్యవహరించాలని వైఎస్ఆర్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్వీ మోహన్ రెడ్డి సూచించారు. ఆలూరు పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి ఆధ్వర్యంలో నిర్వహించిన సర్ అవగాహన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎస్వీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా పార్టీ నాయకులు, బీఎల్ఏలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపుల అంశాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని సూచించారు. ప్రతి బూత్‌లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే బుసినే విరూపాక్షి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా గ్రామ స్థాయిలో ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్ కమిటీ సభ్యులు రాజేష్ రెడ్డి, బాలకోటరెడ్డి, పరిశీలకులు రామచంద్రారెడ్డి, నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీ సభ్యులు, బీఎల్ఏలు, బూత్ ఏజెంట్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


# డా.ఎస్. సావిత్రి సేవలు అబి నందనీయం

అడిషనల్ డిఎమ్ఇ, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ.



కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ : ఏపీ జి డి ఏ ఆధ్వర్యంలో గైనకాలజి విభాగాధిపతి పదవీ విరమణ వీడ్కోలు సభ... డాక్టర్ ఎస్. సావిత్రి సేవలు అభినందనీయమని గైనకాలజీ విభాగము ఆస్పత్రిలో ముఖ్యమైన విభాగాల్లో ఒకటని విభాగాధిపతిగా ఎటువంటి సమస్యలు రానివ్వకుండా చక్కగా 35 సంవత్సరాల సర్వీస్ ను పూర్తిచేసుకున్నారని అడిషనల్ డిఎమ్ఇ, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ ఆమెను కొనియాడారు. శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీలోని ఓల్డ్ సిఎల్ జి భవనంలో ఏపీజిడిఏ అసోసియేషన్ అధ్యక్షులు డా. బ్రహ్మాజీ మాస్టర్ అధ్యక్షతన గైనకాలజీ విభాగాధిపతి పదవీ విరమణ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హాస్పిటల్ యందు గైనకాలజీ అన్నది ముఖ్య భాగమని చక్కగా నిర్వహించారని, ఎంతో ఒత్తిడి ఉండే విభాగమనీ అయినప్పటికీ చాలా స్మూత్ గా నిర్వహించారని అభినందించారు. ఏపీ జీడిఏ అధ్యక్షులు డా బ్రహ్మాజీ మాస్టర్ మాట్లాడుతూ డాక్టర్ ఎస్. సావిత్రి మేడం సేవలను అభినందిస్తూ ప్రభుత్వ డాక్టర్లందరూ ఐడి కార్డులు తీసుకోవాలని త్వరలో ఎన్నికలు జరుగుతాయన్నారు. కొత్తగా సర్వీసులో చేరిన వారందరు సభ్యులు గా చేరాలని కోరారు. పదవీ విరమణ సన్మాన గ్రహీత డాక్టర్ సావిత్రి సోమశేఖర్ మాట్లాడుతూ గైనకాలజీ విభాగం ఎంతో క్లిష్టమైన కేసులను విజయవంతంగా పూర్తి చేసిందని తన విభాగం లోని ప్రతి ఒక్కరూ తనకి చక్కటి సహకారం అందించారని తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఎస్. సావిత్రి, డా. సుధాకర్ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో రీజినల్ ఐ హాస్పిటల్ సూపరెండెంట్ డా. సత్యనారాయణ రెడ్డి, స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డా. సిఎస్.కె ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ హరిచరణ్, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మి, వివిధ విభాగాధిపతులు, ప్రొఫెసర్లు డా . శ్రీనివాసులు, డా.మంజుల భాయి, డా. శ్రీనివాసులు, డా. రాంశివ నాయక్,ఏపీ జి డి ఏ కోశాధికారి డా. దమామ్ శ్రీనివాసులు, డా. అరుణ,డా. రేణుక, డా. బాల సారయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు



మంత్రాలయం రూరల్ మే 29 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మంత్రాలయం నియోజకవర్గం పరిధిలోని పెద్దకడబూరు, కౌతాళం ,కోసిగి, మంత్రాలయం నాలుగు మండలాల్లోని 10 క్లస్టర్లలో జరిగిన డిజిటల్ మహానాడు కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ విజయం వెనుక మండల అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జీలు, గ్రామ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, భారీగా పాల్గొన్న మహిళలు, కార్యకర్తలు, పార్టీ కుటుంబ సభ్యుల సహకారం ఉందని మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్. రాఘవేంద్ర రెడ్డి గురువారం తెలిపారు. అందరికీ ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నేర నియంత్రణే లక్ష్యం

ఆదివారం ఐపీఎల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యంలో

బెట్టింగ్ కార్యకలాపాలపై గట్టి నిఘా ఉంచాలి.

గంజాయి అమ్మే వారిని, సేవించే వారిని గుర్తించాలి.

విస్తృతంగా డ్రగ్ డిటెక్షన్

కిట్స్ తో తనిఖీలు నిర్వహించాలి.

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.

పోలీసు అధికారులతో నెల

వారి నేర సమీక్షా సమావేశం .





కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ : నేర నియంత్రణే లక్ష్యంగా గట్టిగా పని చేయాలని , ఆదివారం ఐపియల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్ ల నేపథ్యంలో బెట్టింగ్ కార్యకలపాల పై గట్టి నిఘా ఉంచాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశించారు. ఈ సంధర్బంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులతో మాట్లాడుతూ... గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు గంజాయి అమ్మే వారిని, సేవించే వారిని గుర్తించేందుకు జిల్లాలో విస్తృతంగా డ్రగ్ డిటెక్షన్ కిట్స్ తో తనిఖీలు నిర్వహించాలన్నారు. గౌరవ ఏపీ డిజిపి ఆదేశాల మేరకు జూన్ 1 నుండి 30 వరకు ఆపరేషన్ దండాయన కార్యక్రమం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లైంగిక నేరస్థులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. లైంగిక నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఒకటి కంటే ఎక్కువ కేసుల్లో నిందితులుగా ఉన్న సెక్సువల్ అఫెండర్ల పై షీట్లు ఓపెన్ చేయాలన్నారు. వారికి జియో ట్యాగింగ్ చేయాలన్నారు. గత ఏడాది కాలంలో శిక్ష పడిన నేరస్తుల వివరాలు సేకరించి వారిపై నిఘా కొనసాగించాలన్నారు. రౌడీషీటర్స్ కు మానిటరింగ్ చేయాలన్నారు. మిస్సింగ్ కేసులు, దొంగలించబడిన వాహనాలను గుర్తించేందుకు ఆర్టిజిఎస్ సీసీటీవీ 360 అప్లికేషన్ ద్వారా వస్తున్న అలర్ట్‌లను ప్రతిరోజూ సమీక్షించాలన్నారు. "సీసీటీవీ ఏపీ 360 అప్లికేషన్ ను సమర్థవంతంగా వినియోగించాలన్నారు. 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు వచ్చిన కాల్స్ పై వెంటనే స్పందించాలన్నారు. 10 లక్షల పైగా జరిగిన సైబర్ మోసాల పై ఎఫ్ ఐ ఆర్ లు నమోదు చేసి, వెంటనే దర్యాప్తులు చేపట్టాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్ కేసులలో పట్టుబడిన వారి నుండి జరిమానాలు కోర్టుకు మాత్రమే చెల్లించేవిధంగా చూడాలన్నారు. ఈ విషయం లో ఎవరైనా అలసత్వం, నిర్లక్ష్యం ప్రదర్శించే వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒక సంవత్సరం క్రితం బదిలీ అయిన పోలీసు సిబ్బందిని పాత పోలీసు స్టేషన్ లలో కొనసాగించకుండా వారికి కేటాయించిన పోలీసుస్టేషన్లలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య , ఉపేంద్రబాబు, భార్గవి , సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావలసిన ప్రయోజనాలను త్వరితగతిన అందించాలి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.




కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ :ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి రావల్సిన ప్రయోజనాలను త్వరితగతిన అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలు కు సంబంధించి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలకు పెన్షన్ నిధుల విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్సీ , ఎస్టీ అత్యాచార కుటుంబ బాధితులకు విడుదలైన నిధులకు సంబంధించిన సీఎఫ్ఎంఎస్ ఐడీల సృష్టిలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఉద్యోగానికి సంబంధించి ఇప్పటికే కొంతమందికి ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా త్వరితగతిన ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ భూముల కేటాయింపుకు సంబంధించి ప్రభుత్వ భూములను గుర్తించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు చేపడుతున్నారని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు త్వరలో సిద్ధం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. గృహ స్థలాల కేటాయింపులో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి కూడా అధికారులు కృషి చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. సంప్రదాయ గృహ స్థలాల కేటాయింపుకు బదులుగా అవసరమైన అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో (టిడకో) గృహాలను కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సాధ్యమైనంత త్వరగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరేలా నిర్ణయాలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లాలోని హాస్టళ్లలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు టాయిలెట్ల మరమ్మతులు చేపట్టడం జరిగిందన్నారు. 10 నుంచి 15 రోజుల్లో సంబంధిత పనులు పూర్తికానున్నాయన్నారు. హాస్టళ్లలో ఆర్ఓ ప్లాంట్లు, మెష్‌లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు కూడా విస్తృతంగా చేపట్టినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి నెల చివరి రోజున సివిల్ రైట్స్ డే నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.. అదే విధంగా సంబంధిత కార్యక్రమానికి డి వి ఎం సి సభ్యులను ఆహ్వానించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వహించిన సివిల్ రైట్స్ డే కార్యక్రమం యొక్క ఫోటోలను తనకు పంపాలని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ నిర్వహణ కు సంబంధించి వచ్చే సోమవారం నుండి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని ఆదేశించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారి రాధిక గత సమావేశంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో డి వి ఎం సి సభ్యులు ప్రస్తావించిన అంశాల పై అధికారులు తీసుకున్న చర్యల గురించి వివరించారు.పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించండి. జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం అనంతరం సఫాయి కర్మచారుల సమావేశం నిర్వహించారు. పారిశుధ్య కార్మికులకు గ్లోవ్స్, ఇతర పరికరాలను అందించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో హౌసింగ్ పిడి చిరంజీవి, డి ఆర్ డి ఏ పిడి రమణ రెడ్డి, కర్నూలు నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ మనోహర్, డ్వామా ఏపిడి మాధవి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులసి దేవి, డివిఎమ్ సి సభ్యులు మాలతి, సురేంద్ర, మద్దిలేటి, వెంకట నాగరాజు, రవి కుమార్, మధు నాయక్, రాజేంద్ర ప్రసాద్, సురేష్ గౌడ్, మద్దిలేటి, స్కావెంజర్ కమిటీ సభ్యులు ధర్మరాజు, రాజేంద్రప్రసాద్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను చైతన్యపరిచేందుకే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'





రాష్ట్ర మున్సిపల్ పరిపాలన

శాఖ సీడీఎంఏ పి. సంపత్ కుమార్.

రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి.

అపరిశుభ్రత సృష్టించే వారిపై జరిమానాలు, కేసులు.

కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ :రాష్ట్రంలోని నగరాలు, పట్టణాల ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం తీసుకురావడానికే ప్రభుత్వం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సీడీఎంఏ) పి. సంపత్ కుమార్, ఐఏఎస్ తెలిపారు. శనివారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో భాగంగా నగరంలోని ఏ.క్యాంపు అశ్విని ఆసుపత్రి సమీపంలోని డ్రైనేజీ కాలువ, గణేష్‌నగర్ -- శ్రీరామ్‌నగర్ ప్రాంతాల్లోని సుద్దవాగులో పూడికతీత, పారిశుధ్య పనులను సీడీఎంఏ, జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారిణి డాక్టర్ ఏ. సిరి, పాణ్యం శాసనసభ్యురాలు గౌరు చరితారెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీఎంఏ మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర -- స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నాలుగు వారాల పాటు నగరాలు, పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరాలు, పట్టణాల్లో పరిశుభ్రతలో గణనీయమైన మార్పు రావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు, ప్రజల సహకారం ఉంటే నగరాలు ఎంత పరిశుభ్రంగా మారగలవో ప్రత్యక్షంగా చూపించడమే 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' లక్ష్యమన్నారు.మొదటి వారంలో రహదారులు, కూడళ్లు, చెత్త పేరుకుపోయే ప్రాంతాల్లో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపట్టగా, రెండో వారంలో రాష్ట్రంలోని అన్ని నగరాలు, పట్టణాల్లో డ్రైన్లు, కాలువలు, నాళాల పూడికతీత, శుభ్రత పనులు చేపడుతున్నట్లు వివరించారు. పరిశుభ్రతలో స్థానిక సంస్థల పాత్ర 80 శాతం ఉంటే, మిగిలిన 20 శాతం ప్రజల భాగస్వామ్యమే కీలకమన్నారు. కర్నూలులో కె.సి. కాలువను నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆధ్వర్యంలో ఎంతో అందంగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో పరిశుభ్రత పట్ల మరింత అవగాహన పెంచుతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని బయో-మైనింగ్, ఈ-ఆటోల పంపిణీ వంటి కార్యక్రమాలకు అయ్యే వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తోందన్నారు. పర్యావరణానికి హాని కలిగించే చర్యలపై కఠిన నిర్ణయాలు తీసుకునేందుకు ఇటీవల సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు జిల్లా కలెక్టర్లకు విస్తృత అధికారాలు లభించాయని చెప్పారు. రహదారులపై చెత్త వేస్తున్న వారిపై భారీ జరిమానాలు విధించేలా త్వరలో మార్గదర్శకాలు జారీ చేస్తామని, అవసరమైతే కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో పాల్గొనేందుకు సీడీఎంఏ కర్నూలుకు రావడం సంతోషకరమన్నారు. మూడో వారంలో వాణిజ్య ప్రాంతాల శుభ్రతతో పాటు వ్యర్థాల వర్గీకరణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, నాలుగో వారంలో ప్రజా మరుగుదొడ్లు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు.హంద్రీ నది శుభ్రత కార్యక్రమానికి మున్సిపల్ శాఖ సహకారం అందించాలని కోరారు. ప్రజల భాగస్వామ్యం, చైతన్యం ఉంటేనే పరిశుభ్రమైన నగరాన్ని నిర్మించగలమన్నారు. నగరంలో ప్రతిరోజూ సుమారు 225 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోందని, ప్రజలు ఇంటి వద్దే వ్యర్థాలను తడి -- పొడి చెత్తగా వేరు చేసి నగరపాలక సంస్థకు అందిస్తే ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ ద్వారా సమర్థవంతంగా నిర్వహించవచ్చన్నారు.నగరంలో ఇప్పటికే లక్షల టన్నుల చెత్తను బయో-మైనింగ్ ద్వారా గణనీయంగా తగ్గించగలిగామని తెలిపారు. నగర స్వచ్ఛత కోసం నగరపాలక సంస్థ నిరంతరం కృషి చేస్తోందని, రహదారులు, డ్రైన్లు, వాణిజ్య ప్రాంతాలు, ప్రజా మరుగుదొడ్లు తదితర ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలు చెత్తను రహదారులపై, కాలువల్లో వేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఇంటి వద్దే వ్యర్థాలను వర్గీకరించి అందించాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో భాగస్వాములు కావాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, సూపరింటెండెంట్ రామకృష్ణ, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పదవి వీరమణ పొందిన ఎస్సైలు , పోలీసు కానిస్టేబుల్ ను సన్మానించిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్







కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ :సుధీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు సిబ్బంది పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం పదవి వీరమణ పొందిన


1) కర్నూలు స్పెషల్ బ్రాంచ్ ఎస్సై - ఎమ్ . సి . రంగయ్య .
2) ఆదోని ట్రాఫిక్ పియస్ ఎస్సై - ఆర్ హెచ్ చంద్రశేఖర్ .
3) వెల్దుర్తి పియస్ కానిస్టేబుల్ - టి. నాగభూషణం లను

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వారి సేవలను అభినందిస్తూ శాలువ, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను, బహుమతులను అందజేశారు. కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీ ని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసూధన్ రావు, ఆర్ ఐ నారాయణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు , పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

# రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలి

**జిల్లా అభివృద్ధికి వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, పశు సంవర్ధక రంగాలకు విస్తృతంగా రుణాలు అందించాలి.**

**డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ, డీఎల్ఆర్సీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి.**






కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ : జిల్లాలో రైతులు, విద్యార్థులు, ఎంఎస్ఎంఈ యూనిట్లు, మెప్మా సంఘాలు, స్వయం ఉపాధి రంగాలకు రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి బ్యాంకర్లను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (డీసీసీ ) మరియు డిస్ట్రిక్ట్ లెవల్ రివ్యూ కమిటీ (డిఎల్ఆర్సి) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...రుణాల మంజూరులో సిబిల్ స్కోర్‌ను ఒక ప్రమాణంగా పరిగణించినప్పటికీ, అర్హులైన రైతులు, విద్యార్థులు, స్వయం ఉపాధి లబ్ధిదారులు రుణాల కోసం తిరస్కరణకు గురికాకుండా బ్యాంకులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి కిసాన్ క్రెడిట్ కార్డుల ఆధారంగా రైతులకు అందిస్తున్న రుణాల విషయంలో, భూ యజమానులు రుణాలు పొందకపోతే అదే భూమిని సాగు చేస్తున్న కౌలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. ఇందుకు అవసరమైన అర్హుల జాబితాను సంబంధిత శాఖల ద్వారా బ్యాంకులకు అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసానికి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా రుణాల విషయంలో బ్యాంకులు ఆలస్యం చేయకుండా, నిబంధనల మేరకు రూ.7.50 లక్షల వరకు రుణాలను వెంటనే మంజూరు చేయాలని సూచించారు. అలాగే విదేశీ విద్య లేదా ఉన్నత విద్య కోసం అధిక మొత్తంలో రుణాలు అవసరమైన విద్యార్థులకు, వారికి చెందిన ఆస్తులను తనఖాగా స్వీకరించి రూ.50 లక్షల వరకు విద్యా రుణాలు మంజూరు చేసే అవకాశాలను పరిశీలించాలని పేర్కొన్నారు. అవసరమైతే సంబంధిత ప్రభుత్వ అనుమతుల కోసం పై అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో కొన్ని బ్యాంకులు వివిధ ప్రభుత్వ పథకాల కింద రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నాయని, అటువంటి బ్యాంకులు వెంటనే తమ పనితీరును మెరుగుపరుచుకుని లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. పశుసంవర్ధక రంగ అభివృద్ధికి బ్యాంకులు విస్తృతంగా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ సూచించారు. కొత్తగా పశువుల పెంపకం చేపట్టే లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఇప్పటికే ఉన్న పశువుల ఆధారంగా పదేపదే రుణాలు పొందే పరిస్థితులకు అవకాశం కల్పించరాదన్నారు. కర్నూలు జిల్లా పాల ఉత్పత్తి, మాంసం ఉత్పత్తిలో రాష్ట్రంలో అగ్రగామిగా ఉందని, కోడి మాంసం ఉత్పత్తిలో కూడా అత్యుత్తమ స్థాయిలో ఉందని పేర్కొన్నారు. ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి బ్యాంకులు పశుసంవర్ధక రంగానికి మరింత మద్దతు అందించాలని కోరారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడితేనే తలసరి ఆదాయం పెరుగుతుందని, తద్వారా జిల్లా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. అందువల్ల బ్యాంకులు అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించి వ్యవసాయం, స్వయం ఉపాధి, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ ) తదితర రంగాలకు విస్తృతంగా రుణాలు అందించాలని కోరారు. అలాగే ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన, ప్రధానమంత్రి ముద్ర యోజన, టిడ్కో గృహాల రుణాలు తదితర ప్రభుత్వ పథకాల కింద అర్హులైన లబ్ధిదారులకు నిర్ణీత గడువులో రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని బ్యాంకర్లను కోరారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ పి. మోహన్ మాట్లాడుతూ... స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (SLBC) 2026-27 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను వెల్లడించారు. ముఖ్యంగా వ్యవసాయ రుణాలు మరియు ఎంఎస్ఎంఈ రుణాల లక్ష్యాలను గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే గణనీయంగా పెంచినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని బ్యాంకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని కోరారు. ఈ సమావేశానికి ఆర్బీఐ లీడ్ డిస్టిక్ ఆఫీసర్ ఎలమందారెడ్డి , కెనరా బ్యాంక్ కర్నూలు రీజియన్ డివిజనల్ మేనేజర్ సురేష్ కుమార్ , ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజా మహేంద్ర నాథ్ , డి ఆర్ డి ఏ పి డి రమణారెడ్డి డి.ఎస్.ఓ రాజా రఘువీర్, ఫిషరీస్ డిడి రంగనాథ రావు , ఏపీఎంఐపి పిడి శ్రీనివాసులు , మెప్మా పిడి శ్రీనివాసులు ,ఇండస్ట్రీస్ డిడి జవహర్ బాబు , హార్టికల్చర్ ఏడి రాజా కృష్ణారెడ్డి , ఏడి అగ్రికల్చర్ రాజశేఖర్, అన్ని బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# యువతా స్మార్ట్ ఫోన్ వద్దు? చదువు ముద్దు

**ప్రజా పరిరక్షణ సమితి.**

కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం : సామాజిక మాధ్యమాల్లో యువత చెడు వ్యసనాలకు, బానిసలు అవుతున్నారని ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కె. బలరాం అన్నారు. సోషియల్ మీడియాలో ఫేస్ బుక్, యూ ట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ చూసి విద్యార్థులు,యువత సెల్ ఫోన్ కు బానిసలు అవుతున్నారని అని అన్నారు. యువత, విద్యార్థులు సెల్ ఫోన్ లో వస్తున్న వీడియోలు చూసి చెడు ,వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, చదువు పై శ్రద్ధ పెట్టడం తగ్గించినారు అని అన్నారు. స్మార్ట్ ఫోన్ లో వస్తున్న అశ్లీల ఫోటోలు చూసి, చెడి పోతున్నారు.తల్లి తండ్రులు చెప్పిన మాటలు వినకుండా, కుటుంబలపైన తిరుగుబాటు చేస్తున్నారు., విద్యార్థులు, యువత జీవనశైలి విధానంలో మార్పు చెందాలి అని అన్నారు. పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టడం, చేసే పని విధానంలో, తల్లి తండ్రులు దృష్టి పెట్టడం, వారి ప్రవర్తన కోసం కృషి చేయాలని కోరారు. నేటి యువత,విద్యార్థులు తమ సొంత నిర్ణయాల వల్ల వారు చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని అని అన్నారు. తల్లి తండ్రులు పర్యవేక్షణలో ఉన్న వారు మాత్రం విద్యార్థులు, యువతా ఉన్నత స్థాయిలో విజయాలు సాధించడం జరుగుతున్నది. తల్లిదండ్రులు పర్యవేక్షణలో లేని వారు మాత్రమే చెడు వ్యసనాలకు బానిస అవుతున్నారని అని అన్నారు. ఇప్పటికైన యువతా, విద్యార్థులు తమ ప్రవర్తన శైలి, జీవన శైలిలో మార్పు చెందాలని ప్రజా పరిరక్షణ సమితి నేతలు పిలుపునిచ్చారు.యువత దేశానికి పట్టుగొమ్మలు అని అన్నారు.మేధావులు, ప్రజలు యువతను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, స్మార్ట్ ఫోన్ వల్ల జరిగే ప్రమాదాలను, స్కూల్స్, కాలేజీలో సెమినారు నిర్వహించి, విద్యార్థులు, యువతను చైతన్యం చేసే బాధ్యత మన అందరిపై కలదు. అని ప్రజా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కె బలరాం న్యాయవాది పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మానందా యోగి, దేవిడ్, రవి కుమార్, మురళి,ఆదిత్య కుమార్, చంద్ర,శ్రీరాములు నాయుడు, శివమణి, సూరి చంద్రవంశీ, తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ ప్రభల జానకి న్యూఢిల్లీ 7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు ఆహ్వానం



అమలాపురం ప్రతినిధి మే 30 యువతరం న్యూస్:చైతన్య సారస్వత పరిషత్ సౌజన్యంతో శ్రీశ్రీ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జూన్ 6 ,7 తేదీలలో రాజమహేంద్రవరం గోదావరి గ్లోబల్ యూనివర్సిటీ లోనిర్వహించబడుతున్న7వ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలకు న్యూఢిల్లీకి చెందిన ప్రముఖ సాహితీ వేత్త, సంగీత విద్వాంసురాలు, పరిశోధకురాలు, జర్నలిస్ట్, ఉపన్యాసకులు, నటిమణి,డాక్టర్ ప్రభల జానకి న్యూఢిల్లీతనకుఏడవ ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభల ఆహ్వానం ఆన్లైన్లోఅందినట్లు డాక్టర్ ప్రబల జానకి శనివారంతెలిపారు.తెలుగు విశ్వవిద్యాలయం నుండి తులనాత్మక సాహిత్యం పై ఎం.ఫిల్ డిగ్రీ పొందిన జానకి భక్తి పథంలో ప్రస్థాన త్రయం పోతన ,రామదాసు ,త్యాగరాజు అంశాలపై ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్ డి అందుకున్నారు "ఆంధ్ర భారతంలో స్త్రీ పాత్రలు" పరిశోధక రచనపై బరంపురం యూనివర్సిటీ నుండి డి.లీట్ డిగ్రీ పొందారు అంతేకాకుండా ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి నటన, నాటకం ,దర్శకత్వం, జర్నలిజంపై డిప్లమాలు చేశారు .ఢిల్లీ యూనివర్సిటీ నుండి కర్ణాటక సంగీతంలో సంగీత శిరోమణి బి.ఈ.డి డిగ్రీ పొందారు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి "వేదిక్ ఆస్ట్రాలజీ "లో ఎంఏ డిగ్రీ చేశారు ఆమె వేలాది రచనలు చేశారు. "సరస్వతీ నమస్తుభ్యం "అనే విశ్లేషణాత్మక వ్యాస సంపుటి జానకి గారి ప్రతిభకు గీటురాయి. కవి సామ్రాట్ విశ్వనాథ వారి విషాదంత నాటకాలపై ఆమె రాసిన పరిశోధక సృజనకు మణిదీపంగా ప్రఖ్యాత సాహితీ వేత్త ,శతావధాని ప్రొఫెసర్ డాక్టర్ బేతవోలు రామబ్రహ్మం పేర్కొనడం ఆమె ప్రతిభకు నిదర్శనం. ముఖ్యంగా ప్రభల జానకి కోనసీమకు చెందిన వారు కావడం కోనసీమ వాసులకు గర్వకారణం. ఇంత ప్రతిభావంతురాలైన జానకి ప్రపంచ తెలుగు సాహిత్య మహాసభలో పాల్గొనడం ఎంతో ఆనందం అని ఆమె అన్నారు. తనకు ఆహ్వానం పంపిన చైతన్య సారస్వత పరిషత్ చైర్మన్ చైతన్య రాజు, శ్రీ శ్రీ కళా వేదిక సీఈవో "కళా రత్న" కత్తి మండ ప్రతాప్, శ్రీ శ్రీ కళావేదిక జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరీ భూషణం, శ్రీశ్రీ కళావేదిక జాతీయ ప్రణాళిక అధికారి డాక్టర్ టి. పార్థసారథి, శ్రీ శ్రీ కళావేదిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు నల్లా నరసింహమూర్తి, జిల్లా కన్వీనర్ బి.వి వి .సత్యనారాయణ లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధి కూలీ హరిరాముడు మృతుడి కుటుంబానికి టీడీపీ నేతలు ఆర్థిక సహాయం



కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ : కర్నూలు జిల్లా ఎరకత్వ గ్రామానికి చెందిన హరి రాముడు 37 శుక్రవారం ఉపాధి హామీ పనులు చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. గ్రామస్తులు హుటాహుటిన హరి రాముడిని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య రమాదేవి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మరణ వార్త వినగానే టిడిపి నాయకులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎరకత్వ గ్రామానికి చేరుకొని బాధితుడి కుటుంబానికి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని పరామర్శించి ఉపాధి హామీ పనులు చేస్తూ కుప్పకూలిన హరి రాముడికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. హరి గ్రామంలో చురుకుగా ఉంటూ అందరితో కలిసి ఉండేవారని టిడిపి పార్టీలో చురుకుగా ఉండేవారని యుక్త వయసులో మృతి చెందడంతో తమ ఇంటికి పెద్ద దిక్కు లేకుండా పోయారని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కంటతడి పెట్టారు. వారికి టిడిపి నేతలు తమకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు రంగస్వామి రెడ్డి, గ్రామ మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, యువ నాయకుడు జీవీ రాముడు, జిలానీ, చంద్ర,లింగన్న,కరీం, చాంద్ బాషా, హీరూ నాయక్, రవి నాయక్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# మనబడి బడి పిలుస్తుంది-రండి వచ్చి చేరండి

**బడి పిలుస్తోంది విద్యా చైతన్య రథం కార్యక్రమం**




పెద్దకడబూరు మే 30 (యువతరం న్యూస్ ప్రతినిధి) : మండల కేంద్రమైన పెద్దకడబురు గ్రామంలో శనివారం బడి పిలుస్తుంది విద్య చైతన్య రథం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంఈఓ లు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ముఖ్యంగా 5 సంవత్సరాలు పూర్తయి ఆరవ సంవత్సరములోకి అడుగుపెడుతున్న పిల్లలను ఒకటో తరగతిలో చేర్పించాలని, అలాగే ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరాలని తెలిపారు. అదేవిధంగా 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు 6వ తరగతిలో మరియు ఇతర విద్యార్థులు ఉన్నత తరగతుల్లో తప్పనిసరిగా చేరాలని తెలియజేశారు. బడి బయట ఉన్న ప్రతి చిన్నారిని తప్పనిసరిగా పాఠశాలలో చేర్పించాలని పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత విద్యతో పాటు ఉచిత మధ్యాహ్న భోజన పథకం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు, షూస్ మరియు ఉచిత బ్యాగులు అలాగే ఇంగ్లీష్ నేర్చుకోవడానికి డిక్షనరీలు కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు మంచి వాతావరణంలో నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. చదువుతో పాటు ఆటలు, పాటలు, పోటీలు వంటి సహ పాఠ్య కార్యక్రమాలను కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా అసిస్టెంట్ కోఆర్డినేటర్ రఫీక్ ,మండల విద్యాధికారులు 1-2 పి. జగదీష్, రామ మూర్తి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్, మల్లప్ప, ఖాసీంబి, షాహిను భాను, వీరేష్ రాజు, వెంకట రాముడు, వీరన్న, ఇమ్మానుయేలు, రంగమ్మ, యువరాజు, చంద్రుడు, శ్రీధర్, నాగరాజు, ఇందిరమ్మ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి కింద గీతాంజలికి 61,572 "రూ" చెక్కు అందజేత

**సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకువరం**

**టిడిపి ఇన్చార్జ్ నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి**



మంత్రాలయం /పెద్దకడుబూరు (యువతరం న్యూస్ ప్రతినిధి) : పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నకడుబూరు గ్రామానికి చెందిన గీతాంజలికి సీఎం సహాయ నిధి కింద రూ.61,572 విలువైన చెక్కు మంజూరైంది. టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్రరెడ్డి చేతుల మీదుగా చెక్కును శనివారం అందజేశారు. అనంతరం టిడిపి ఇన్చార్జ్ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గవిగట్టు మల్లికార్జున,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎంజి నరసన్న,కోసిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కలగట్ల లక్ష్మన్న,గొట్టమ్మ గారి పెద్ద నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవం



అమడగూరు మే 30 యువతరం న్యూస్: ఓబుల దేవర చెరువు మండల కేంద్రంలోని సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఒడిసి సివిల్ సప్లై గోడను వద్ద సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కోశాధికారి లక్ష్మీనారాయణ సీఐటీయూ సీనియర్ నాయకులు రమణ మాట్లాడుతూ 1970 మే 30 న ఏర్పడిన సీఐటీయూ ఐక్యత పోరాటం నినాదంతో దేశవ్యాప్తంగా కార్మికులను ఐక్యం చేస్తూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పోరాడుతోందన్నారు కార్మికుల హక్కులను హరిస్తూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా సీఐటీయూ ఇతర కార్మిక సంఘాలను ఐక్యం చేసి ఉద్యమాలు చేసిందన్నారుబిజెపి అనుసరిస్తున్న మతోన్మాద విధానాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ కార్మికులప్రజల ఐక్యతను పెంపొందించడానికి సిఐటియు కృషి చేస్తుందన్నారుకష్టజీవుల శ్రమకి విలువ,గౌరవం లభించే సమసమాజ స్థాపన కోసం సిఐటియూ పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ యూనియన్ నాయకులు కుళ్లాయప్పకిష్టప్ప నారాయణ స్వామి నాగరాజురవి నాగమునితదితరులు పాల్గొన్నారు.

# చిన్నజొన్నగిరి లో స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని,ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్క పక్కీరప్ప



తుగ్గలి, మే 30(యువతరం న్యూస్): తుగ్గలి మండలం పరిధిలోని చిన్న జోన్న గిరిలో ఎస్సీల స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఆంధ్రప్రదేశ్ కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్క పక్కీ రప్ప, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కార్యకర్త చెక్క నాగప్ప శనివారము బ్రిడ్జి ప్రారంభోత్సవానికి వచ్చిన పత్తికొండ శాసనసభ్యులు కెఈ శ్యామ్ కుమార్ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న జొన్నగిరి లో స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో కబ్జాకు గురవుతుందని అందుకు వెంటనే కబ్జా గురి కాకుండా తక్షణమే కాంపౌండ్ వాల్ నిర్మించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. అందుకు ఎమ్మెల్యే కెఈ శ్యామ్ కుమార్ స్పందించి త్వరలోనే చిన్న జొన్నగిరిలో స్మశాన్ని వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మిస్తామని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్నజొన్నగిరి గ్రామస్తులు పాల్గొన్నారు.

Yuvatharam News
యువతరం న్యూస్
The Voice of youth
ఆదివారం 31-05-2026

# గ్రామాల అభివృద్ధి టిడిపి ధ్యేయం

పత్తికొండ ఎమ్మెల్యే శ్యామ్ కుమార్.....



తుగ్గలి మే 30 (యువతరం న్యూస్): గ్రామాల అభివృద్ధి టీడీపీ ధ్యేయమని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యామ్ కుమార్ అన్నారు. తుగ్గలి శనివారం మండలం పరిధిలోని జొన్నగిరి సమీపంలో నిర్మించిన బ్రిడ్జిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాలను అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రస్తుత ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగేంద్ర, గిరిజన సలహా మండలి కమిటీ మెంబర్ వెంకటపతి,ఎంపీడీఓ విశ్వ మోహన్,మాజీ జెడ్పీ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగా శాలివాహన,బీసీ వెంకటస్వామి, బీసీ చంద్రశేఖర్ యాదవ్,టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాలు నాయుడు,బాలన్న,అంజి, జయచంద్ర,చెన్నంపల్లి రాజేంద్ర గౌడ్,మాజీ సర్పంచ్ ఓబులేసు, ఏఈ అబ్బా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థినులను అభినందించిన

కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్.



కర్నూల్ ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ :ఆర్చరీ క్రీడల్లో విశేష ప్రతిభ కనబర్చి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పలు పతకాలు సాధించి కర్నూలు జిల్లాకు గుర్తింపు తీసుకువచ్చిన కర్నూలు పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయం కు చెందిన విద్యార్థినులు మాధురి (9వ తరగతి), మధూర (5వ తరగతి)లను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం అభినందించారు.జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో విద్యార్థినులు ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్న వయసులోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో పతకాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. మాధురి .... జిల్లా స్థాయిలో రెండు స్వర్ణ పతకాలు, ఒక రజత పతకం, ప్రాంతీయ స్థాయిలో కాంస్య, రజత పతకాలు, జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం, దక్షిణాసియా స్థాయిలో స్వర్ణ, రజత పతకాలు, అంతర్జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించింది. మధూర .... దక్షిణాసియా మరియు అంతర్జాతీయ స్థాయిల్లో రజత పతకాలు సాధించి ప్రతిభ చాటింది.విద్యార్థినులకు శిక్షణ అందించిన కేవీఎస్ పాఠశాల క్రీడా శిక్షకులు ఎన్. వజ్ర రాజు (బి.ఏ ., బిపి.ఈడి., ఎం పి. ఈడి ., నైస్ ఆర్చరీ కోచ్ ) సేవలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే విద్యార్థినుల విజయాల్లో కీలక పాత్ర పోషించిన వారి తల్లిదండ్రులను అభినందించారు.మాధురి (9వ తరగతి), మధూర(5 వ తరగతి) ల తల్లి బి. మాధవి, కర్నూలు టౌన్ డీఎస్పీ కార్యాలయంలో మహిళా పోలీసు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్నారు. విధులతో పాటు పిల్లల ప్రతిభను ప్రోత్సహించడం ప్రశంసనీయమని కర్నూలు ఎస్పీ తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఉన్నారు.

# అన్నదాతకు భరోసా ఎక్కడ..?

జూన్ 1న కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలి...

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంగం జిల్లా అధ్యక్షులు వీటీ రామాంజనేయులు...



బుక్కరాయసముద్రం మే 30 యువతరం న్యూస్ :-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు పుట్లూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమీపంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎన్. గోపాలకృష్ణ, సత్తార్ గోపాల్ యాదవ్ పాల్గొని మాట్లాడుతూ జూన్ మాసంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్నప్పటికీ ఇప్పటివరకు రైతులకు ప్రభుత్వం అందించాల్సిన సబ్సిడీ విత్తనాలపై ఎలాంటి కసరత్తు చేయకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతి సంవత్సరం రైతులు ఖరీఫ్ సాగుకు సిద్ధమవుతున్న సమయంలోనే ప్రభుత్వం అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాల్సి ఉండగా ఇప్పటికీ స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం రైతాంగాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.రైతులకు న్యాయం చేయాలని, సబ్సిడీ విత్తనాలను వెంటనే అందుబాటులోకి తేవాలని డిమాండ్ చేస్తూ జూన్ 1వ తేదీన కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి పుట్లూరు మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున రైతులు, కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు పూలరంగడు, రైతు మండల గౌరవ అధ్యక్షుడు.బుసగాని చిన్ని కృష్ణుడుయాదవ్, తల్లారివీరయ్య, రైతులు ఆంజనేయులు, కే.పెద్ద ముని, కె. చిన్న హుస్సేన్, కె.కుళ్లాయప్ప, రాముడు, తదితరులు పాల్గొన్నారు

# ఫేస్బుక్ లో అభ్యంతరకర పోస్టులు,పెట్టినందుకు వ్యక్తి అరెస్టు

అమడగూరు మే 30( యువతరం న్యూస్ ) : అమడగూరు మండలం మహమ్మదాబాద్ పంచాయతీ ( గ్రామం) నివాసం ఉంటూ సామాజిక మధ్యమమైన ఫేస్బుక్ ద్వారా వ్యక్తులను పరువు ప్రతిష్టలకు బంగం కలిగించే విధంగా అభ్యంతరకర మరియు నిరాదర పోస్టులు ప్రచురించినందుకు పసుపులేటి రమేష్ బాబు,పైఅమడగూరు పోలీస్ స్టేషన్ క్రైం నెం.19/2026, ఖ/సావష 111(1), 196(1)(ఖ), 352, 353(2) దీమీ కేసులో నమోదు చేయబడింది దర్యాప్తులో భాగంగా30,05, 2026, తేదీన, మధ్యాహ్నం, అమడగూరు మండలం మహమ్మదాబాద్ గ్రామంలోని టికేఫ్ సమీపంలో నిందితుడిని, గుర్తించి అదుపులోకి తీసుకున్నారు, విచారణ సందర్భంగా నిందితుడు తన ఫేస్బుక్ కత రమేష్ బాబు ద్వారా 28,05, 2026, తేదీన ఏపీఎస్ ఐ డి సి డైరెక్టర్ మరియు జనసేన జిల్లా ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్, అలాగే జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు మరియు ఏ హెచ్ యు డిఏ ఛైర్మన్ టి.సి. వరుణ్‌లను ఉద్దేశించి అవమానకరమైన మరియు పరువు నష్టం కలిగించే పోస్టులను ప్రచురించినట్లు అంగీకరించాడు.నిందితుడి వద్ద నుండి నేరానికి సంబంధించి ఉపయోగించిన రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోబడినవి. సంబంధిత డిజిటల్ ఆధారాలను సేకరించి, చట్టపరమైన చర్యల నిమిత్తం స్వాధీన పరచుకోవడం జరిగింది.సామాజిక మాధ్యమాలను ఉపయోగించి వ్యక్తుల పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించడం, ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోస్టులు చేయడం, ప్రజా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడడం చట్టరీత్యా నేరమని ప్రజలకు తెలియజేయడమైనది.నిందితుడిని 30.05.2026 తేదీ మధ్యాహ్నం 1.30 గంటలకు అరెస్టు చేసి, రిమాండ్ కు పంపడం జరిగింది

# టెన్త్, ఇంటర్ ఫలితాలే భవిష్యత్ కెరీర్‌కు పునాది



















కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్

ప్రతిభావంతులైన పోలీసుల పిల్లలకు ఎస్పీ అభినందనలు.

ఇంటర్, టెన్త్ లలో 95 శాతం మెరిట్ సాధించిన పోలీసు కుటుంబాల విద్యార్థులకు అభినందన పత్రాలు, బహుమతులు అందజేసిన ... ఎస్పీ.

కర్నూలు ప్రతినిధి మే 30 యువతరం న్యూస్,:నిరంతరం కష్టపడి చదివితే విజయాలు సాధ్యం... విద్యార్థులకు ఎస్పీ సందేశం. 2025-26 విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన పోలీసు కుటుంబాల విద్యార్థులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో అభినందించారు. ఈ సందర్భంగా పదో తరగతి పరీక్షల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 14 మంది విద్యార్థులను, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 95 శాతానికి పైగా మార్కులు సాధించిన 20 మంది విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.వారి ప్రతిభను గుర్తిస్తూ అభినందన పత్రాలు మరియు ఫాస్ట్‌ట్రాక్ వాచ్‌లను బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా కర్నూలు ఎస్పీ మాట్లాడుతూ...పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన దశలన్నారు.ఈ స్థాయిలో సాధించిన ఫలితాలే భవిష్యత్తులో ఇంజినీరింగ్, మెడిసిన్, సివిల్ సర్వీసెస్, ఉపాధ్యాయులుగా తదితర రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు.కష్టపడి చదవడం, లక్ష్యసాధన కోసం నిరంతర శ్రమ, తల్లిదండ్రుల ప్రోత్సాహం విజయానికి ప్రధాన కారణాలని తెలిపారు.టెన్త్, ఇంటర్ తర్వాత కూడా నిర్లక్ష్యం చేయకుండా ఎంసెట్, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్య ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని, ఉన్నత విద్యాభ్యాసంతో పాటు మంచి ఉద్యోగాలు సాధించి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో సివిల్ సర్వీసెస్, మెడిసిన్, ఇంజినీరింగ్ వంటి రంగాల్లో రాణించి జిల్లా కు , రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. సివిల్, ఏఆర్, హోంగార్డు విభాగాలకు చెందిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బంది విద్యార్థులు, విద్యార్థినులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, డీఎస్పీలు జె. బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, భార్గవి, సీఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, పోలీసు కుటుంబ సభ్యులు ఉన్నారు.

# సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించిన కార్మిక వర్గం. ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు.




కర్నూల్ ప్రతినిధి మే 30 యువతరం న్యూస్ :సిఐటియు కర్నూల్ న్యూ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ సభ కార్మిక కర్షక భవన్ నందుఉదయం 10గంటలకుజరిగిందిఈసమావేశానికి సిఐటియు నగర అధ్యక్షులు వై నగేష్ అధ్యక్షత వహించారు. సభ ప్రారంభానికి ముందు సిఐటియు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది సిఐటియు కార్మిక జెండాను సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ జెండా ఆవిష్కరణ చేశారు. ప్రజానాట్యమండలి కళాకారులు సిఐటియు విశిష్టత గురించి పాటలు పాడి కార్మికులను ఉత్తేజపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ సిఐటియు నగర ప్రధానకార్యదర్శిఆర్.నరసింహులు జిల్లా నాయకులు టి రాముడు లు ఆవిర్భావ దినోత్సవ సభలో కార్మికులనుఉద్దేశించిమాట్లాడుతూ సిఐటియు 1970 మే 30 తారీఖున ఏర్పడిందని ఐక్యత పోరాటం అనే నినాదంతో 56 సంవత్సరాలుగా కార్మిక వర్గ పక్షాన నిలబడి కార్మికుల హక్కుల సాధన కోసం నీతి నిజాయితీగా అకుంఠిత దీక్ష పట్టుదలతో కార్మికుల హక్కులే ప్రధానంగా తీసుకొనియజమానుల నిరంకుశత్వానికివ్యతిరేకంగానికరంగా పోరాటం చేసిభారతదేశంలో అగ్రగామి సంఘంగా కోట్లాదిమంది సంఘంలో సభ్యత్వం తీసుకొని అతిపెద్ద కార్మిక సంఘంగా భారతదేశంలో నిలిచిందని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులైన హమాలీ ఆటో భవన నిర్మాణం షాప్ గుమస్తాలు సెక్యూరిటీ గార్డ్ గిగ్గ్ వర్కర్స్ మొదలగు కార్మికుల సమస్యలపై ఈ ఎస్ ఐ పి ఎఫ్ కనీస వేతనం పని భద్రత ఇన్సూరెన్స్ కార్మిక సంక్షేమ బోర్డు కోసం నిరంతరం పోరాటం చేస్తున్నది సంఘటిత రంగమైన కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు స్కీం వర్కర్లు అంగన్వాడీ ఆశా మధ్యాహ్న భోజనం, ప్రభుత్వ రంగ సంస్థలైన ఎల్ఐసి రైల్వే బిఎస్ఎన్ఎల్ మొదలగు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడడం కోసం నిరంతరం పోరాటం చేస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలనుఎప్పటికప్పుడు ఎండగడుతూ సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి అండగా నిలిచి పెద్దన్న పాత్ర పోషిస్తున్నటువంటి సంఘం సిఐటియు అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు దాసోహం అంటూ కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక వర్గాన్ని వారి శ్రమను దోచుకునేవిధంగా ప్రభుత్వాలు చట్టాలను చేస్తున్నాయి ఎనిమిది గంటల పని విధానాన్ని మార్చి 12 గంటల పని చేయాలని దుర్మార్గంగా చట్టాలను చేస్తున్నారు కార్మికుల జీవన ప్రమాణాలను అభివృద్ధి వైపు కాకుండా తిరోగమనంవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నడిపిస్తున్నాయి దీనివల్ల కొనుగోలు శక్తి పడిపోయి దేశం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని అన్నారు సంపదకు మూల పురుషులైన శ్రమజీవుల శ్రమను గుర్తించి కనీస వేతనాలు అమలు చేయకపోతే సంపద భోగి పడిపోయి కొనుగోలు శక్తి పడిపోతుందని కొద్దిమంది చేతుల్లో సంపద పోగుబడిపోయి ఎక్కువమంది చేతిలో డబ్బులు లేకపోతే అది విప్లవ పోరాటానికి దారితీస్తుందని అన్నారు పెట్టుబడి దారీ వ్యవస్థ కుప్పకూలడం ఖాయం అన్నారు కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్లు తీసుకు వచ్చాము కార్మికులను అణచివేసి తమగుప్పెట్లోపెట్టుకుంటాము అని పెట్టుబడుదారులు కేంద్రరాష్ట్రప్రభుత్వాలు బ్రహ్మవడి అనుకుంటే అరచేతిలో సూర్యున్నిబంధించాలని అనుకుంటేఎలామాడి మసి అయిపోతారో ఆవిధంగా కార్మిక వర్గాన్ని ఎంత అణచి పెట్టాలని చూసినా ఏదోఒకరోజుకార్మికులలో విప్లవజాలలు రగిలి మీ కోటా కోడలను బద్దలు కొట్టి మిమ్ములను అంతం చేసి మీ దోపిడి రాజ్యాన్ని కుప్ప కూల్చడం ఖాయం అన్నారు స్వాతంత్ర పోరాటంలో ఆనాడు బ్రిటిష్ వారు మన దేశ సంపదను కొల్లగొడుతున్నారని భారతదేశం నుండి బ్రిటిష్ వారిని తరిమి కొట్టాలని ఏ విధంగా కుల మత భేదం లేకుండాపోరాటం చేశాము అదే విధంగా మన భారతదేశంలో ఉన్న కార్పొరేట్ పెట్టుబడి దారి ప్రభుత్వాలు మన దేశ సంపదను మొత్తం కొల్లగొడు తున్నారు ప్రజల పైన భారాలు వేస్తున్నారు మన దేశ సంపదను కాపాడుకోవడం కోసం మన పైన పడుతున్న భారాలకుకార్పొరేట్పెట్టుబడిదారీప్రభుత్వాల విధానాలకువ్యతిరేకంగా పెద్ద ఎత్తున మరో స్వాతంత్ర పోరాటానికి కార్మిక వర్గం సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నగర ఆఫీస్ బేరర్స్ ఎస్ఎండి మహ్మద్ రఫీ ఎం వెంకటేశ్వర్లు ఆర్ ఓబులేసు జి ఏసు ఎస్ హుస్సేన్ వలి బతుకన్న మెడికల్ రేప్స్ యూనియన్ జిల్లానాయకులు సురేంద్ర ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు బాలు కరుణాకర్ కృష్ణ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షులు రాఘవేంద్ర రజక సంఘం జిల్లా కార్యదర్శి గురు శేఖర్ శ్రీనివాసులు రాముడు చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు లక్ష్మయ్య మళ్లీ భాష ఆటో యూనియన్ నగర ఆఫీస్ బేరర్స్ నబి మళ్లీ సెంషేర్ భాష హమాలియూనియన్ నాయకులు రామకృష్ణ రాజు

# రోజుకు ఒక కిలోమీటర్ నడిస్తే ఎన్ని క్యాలరీలు కరుగుతాయి నిపుణులు చెబుతున్న సింపుల్ లెక్క ఇదే!



బరువు తగ్గడానికి జిమ్‌కి వెళ్లాల్సిన అవసరం లేదు. క్రమం తప్పకుండా నడిస్తే చాలు అని వైద్యులు చెబుతుంటారు. అయితే, మనలో చాలా మందికి ఒక సందేహం ఉంటుంది. నేను రోజుకు ఇంత దూరం నడుస్తున్నాను కదా, దీనివల్ల ఎన్ని క్యాలరీలు ఖర్చవుతున్నాయి? అని. దీనికి సంబంధించిన శాస్త్రీయ విశ్లేషణను ఇప్పుడు చూద్దాం. బరువు తగ్గాలనుకునే వారికి నడక అత్యంత సులభమైన వ్యాయామం. అయితే, ఒక కిలోమీటర్ నడిస్తే ఖచ్చితంగా ఎన్ని క్యాలరీలు కరుగుతాయనేది వ్యక్తి, బరువు, నడిచే వేగంపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా ఒక కిలోమీటర్ నడకలో ఖర్చయ్యే క్యాలరీలు మీ శరీర బరువుపై ఆధారపడి ఉంటాయి. నిపుణుల లెక్కల ప్రకారం.. ఒక కిలోమీటర్ నడిస్తే సగటున 62 నుండి 65 క్యాలరీలు ఖర్చవుతాయి. మీ బరువు ఎక్కువగా ఉంటే (ఉదాహరణకు 80-90 కిలోలు), అదే ఒక కిలోమీటర్ నడకకు మీరు 80 నుండి 90 క్యాలరీలు ఖర్చు చేసే అవకాశం ఉంది. దీనిని కిలోమీటర్ల కంటే అడుగులలో లెక్కిస్తే, సుమారు 1200 నుండి 1500 అడుగులు వేస్తే ఒక కిలోమీటర్ పూర్తవుతుంది. క్యాలరీలను ప్రభావితం చేసే అంశాలు కూడా ఉన్నాయి. మెల్లగా నడవడం కంటే వేగంగా (దీతీఅంఎ ఔశ్రీఎఱఅస్త్ర) నడవడం వల్ల గుండె వేగం పెరిగి ఎక్కువ క్యాలరీలు కరుగుతాయి. చదునైన రోడ్డుపై కంటే మెట్లు ఎక్కడం లేదా ఎత్తు పల్లాలు ఉన్న చోట నడవడం వల్ల శరీరంపై ఎక్కువ శ్రమ పడి క్యాలరీల వినియోగం పెరుగుతుంది. ప్రతి వ్యక్తి శరీర తత్వాన్ని బట్టి క్యాలరీలు ఖర్చయ్యే రేటు మారుతుంటుంది. ఎన్ని అడుగులు వేయాలి?: ఆరోగ్యంగా ఉండాలంటే రోజుకు కనీసం 10,000 అడుగులు (సుమారు 7-8 కిలోమీటర్లు) నడవడం లక్ష్యంగా పెట్టుకోవాలి. ఒకవేళ మీరు కేవలం బరువు తగ్గడానికే నడుస్తుంటే, ఆహార నియంత్రణతో పాటు కనీసం 45 నిమిషాల వేగవంతమైన నడక అవసరం. నడక అనేది కేవలం క్యాలరీలను కరిగించడమే కాకుండా, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది. మీ ఫోన్‌లో స్టెప్ కౌంటర్ యాప్ పెట్టుకుని, రోజూ మీరు నడిచే దూరాన్ని గమనించడం వల్ల మీకు మరింత ప్రోత్సాహం లభిస్తుంది.

# పలుకుల తల్లికి.. పదాల పల్లకి



సంగీత సాహిత్యాలు సరస్వతీ స్తనద్వయమని అలంకారికుల మాట. కానీ సి.నారాయణరెడ్డికి అవి రెండు కళ్లు. రెండిటిపైనా ఆయనకు అపారమైన ప్రేమ, ఆసక్తి. ఆయన కవిత్వం,సినీ గీతాలను పరిశీలిస్తే ఈ విషయం తెలుస్తుంది. 'కర్పూర వసంతరాయలు', 'నాగార్జున సాగరం'

కావ్యాల సాహితీమూలాలు, ఆధునిక తెలుగు సాహిత్యంలో వాటి స్థానం తెలిసిందే.అద్భుతమైన గాన యోగ్యత కలిగిన కవ్వాలీలను

ముట్టుకుంటే 'సంగీత సాహిత్య' సమాహార శైలి అనుభూతిలోకి వస్తుంది.సినిమాల్లోనూ ఈ కోవలో అనేక గీతాలు రాశారు సినారె. వాటిలో

'స్వాతి కిరణం' (1992) కోసం ఆయన రాసిన 'సంగీత సాహిత్య సమలంకృతే' గీతాన్ని మనసారా స్మరించుకుందాం.

కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకత్వంలో వచ్చిన 'స్వాతి కిరణం' సినిమా పూర్తిగా సంగీతం, కళాకారులు, వారి నేపథ్యాలు, మనస్తత్త్వాలు ఇతివృత్తంగా తెరకెక్కింది. ఈ సినిమా కోసం సినారె మూడు గీతాలను రాశారు. 'శృతి నీవు.. గతి నీవు, ఈ నా కృతి నీవు భారతీ', 'సంగీత సాహిత్య సమలంకృతే', 'ప్రణతి ప్రణతి ప్రణతి.. ప్రణవనాద జగతికి'.. ఈ మూడు పాటలూ వేటికవే మేటి గీతాలు. సంగీత సాహిత్య కేతనాలు. భారతీయ ఆధ్యాత్మిక సంపదకు నిదర్శనాలు.

**పల్లవిజి**

సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభూషితే
హే భారతీ.. మనసా స్మరామి
శ్రీ భారతీ.. శిరసా నమామి

**చరణం 1**


వేద వేదాంత వనవాసినీ.. పూర్ణ శశిహాసినీ
నాదనాదాంత పరివేషిణీ.. ఆత్మ సంభాషిణీ ?2
వ్యాసవాల్మీకి వాగ్దాయినీ ?2?
జ్ఞానవల్లీ సముల్లాసినీ%ౌ

**చరణం 2**

బ్రహ్మరసనాగ్ర సంచారిణీ.. భవ్య ఫలకారిణీ
నిత్య చైతన్య నిజరూపిణీ.. సత్య సందీపినీ ?2
సకల సుకళా సమున్మేషిణీ ?2?
సర్వరసభావ సంజీవినీ%సంగీత సాహిత్య సమలంకృతే
స్వరరాగ పదయోగ సమభాషితే

సినారె బహుభాషా కోవిధులు, తెలుగు, ఉర్దూ, ఆంగ్లంతో పాటు సంస్కృత భాషలోనూ పాండిత్యం ఆయన సొంతం. 'స్వాతి కిరణం'లోని సింహభాగం పాటలు సంస్కృత సమాసభరతమై వినిపిస్తాయి. ఈ సినిమా కథావస్తువు గురుశిష్య సంబంధం. గురువు శాస్త్రీయ సంగీతజ్ఞుడు. తన శిష్యుడి అసమాన ప్రతిభను మెచ్చుకుని, ముగ్ధుడు కాకపోగా.. అసూయాపరుడై ఆ చిరంజీవి మరణానికి కారణం అవుతాడు. చివరికి పశ్చాత్తాపం చెందుతాడు. ఇక 'సంగీత సాహిత్య సమలంకృతే' విషయానికి వస్తే గురువు తాళపత్రాల్లో ఉన్న ఒక ప్రాచీన కృతిని స్వరపరుస్తున్న సన్నివేశం కోసం ఈ గీతాన్ని కూర్చగా. దీనిని ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం గానం చేశారు. కె.వి. మహదేవన్ 'ఖరహర ప్రియ' రాగంలో దీనిని స్వరపరిచారు. ఈ గీతాన్ని పరిశీలిస్తే వాగ్దేవి, వాగ్దాయినీ అయిన సరస్వతీ దేవిని స్తుతిస్తూ చెప్పిన స్తోత్రంలాగా కనిపిస్తుంది. భారతీయుల ప్రకారం సరస్వతీ దేవి సంగీత సాహిత్యాలకు అధిదేవత. అందుకే 'సంగీత సాహిత్య సమలంకృతే' అంటూ తన కృతిని ప్రారంభించారు కవి. అటు సంగీత పరంగా, ఇటు సాహిత్య పరంగా సమానమైన వర్ణనలతో ఈ గీతంలోని చరణాలను కూర్చారు. పల్లవి మొదలుకుని ప్రతి చరణంలో అది కనిపిస్తుంది. కథ పరంగా సినిమాలో అనంతరామశర్మ (మమ్ముట్టి) ఒక ప్రాచీన కృతిని స్వరపరచాల్సి వస్తుంది. అందుకే సినారె సంస్కృత పదాలతో ఈ పాటను రాశారు. స్వరరాగ పదయోగ సమభూషిత అయిన వాగ్దేవిని 'హే భారతి మనసా స్మరామి/ శ్రీ భారతి శిరసా నమామి' అంటూ వాగ్దేవిని సంగీతాధిదేవతగా స్తుతిస్తూనే, వెంటనే 'వేద వేదాంత వనవాసినీ' అంటూ సాహిత్య పరంగా కీర్తిస్తారు. వేదాలు.. భారతీయ సాహిత్య సంస్కృతులకు తొలి ఆనవాళ్లు, భారతీయ జీవన మూలాలకు పతాకలు! ఆ తర్వాతి పంక్తుల్లో 'నాద నాదాంత పరివేషిణి' అంటూ సంగీతాత్మకం చేస్తారు. వేదాంత పదానికి సరితూగేట్టు నాదాంతం అనే ప్రయోగం చేశారు సినారె. 'బ్రహ్మరసనాగ్ర సంచారిణీ భవ్యఫలకారిణీ/ నిత్య చైతన్య నిజరూపిణీ సత్య సందీపినీ' అన్న చరణంలో సరస్వతీ దేవి బ్రహ్మ నాలుకపైన నివసిస్తుందని అన్నదానిని ప్రతీకగా చెబుతారు కవి. భవ్యఫలం అనేది కైవల్య పదం అని కవి భావన. ముగింపులో 'సకల సుకళా సముల్మేషిణీ / సర్వరసభావ సంజీవినీ%ౌ%' అంటూ వాగ్దేవిని సకల కళా సమున్మేషిణిగా వర్ణిస్తారు కవి. ఆహా! చదువుల తల్లికి ఇంతటి గొప్ప కృతి చదివించిన సినారె పుంభావ సరస్వతే అనిపిస్తారు.

# వర్క్ స్పేస్‌లో వర్త్‌ఫుల్‌గా..




కంప్యూటర్, ల్యాపీ లేకుండా ఒక్కరోజు గడవడం అసాధ్యం. ఐటీ జాబ్ చేసే ఉద్యోగి.. డిగ్రీ చదివే విద్యార్థి.. స్టార్టప్ నడిపే యువ ఆంత్రప్రెన్యూర్.. ఎవరైనా కావచ్చు. గంటలు గంటలు వాటిపైనే పని. ఈ క్రమంలో చాలామంది గమనించరు గానీ.. శరీరంలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మౌస్ ఎక్కువగా వాడటం వల్ల మణికట్టు దగ్గర నల్లగా కాయ కాసేస్తుంది. మోచేయి గుంజడం.. నడుం నొప్పి.. మెడ లాగడం.. కాళ్ల తిమ్మిర్లు ఇలా పలు రకాల సమస్యలు వస్తుంటాయి. వాటిని గమనించకపోతే, పెద్ద అనారోగ్య సమస్యలకు దారి తీయొచ్చు.అందుకే స్మార్ట్‌గా పని చేయాలి. అందుకే ఈ స్మార్ట్ గ్యాడ్జెట్‌లు. వీటిని వాడితే పని ప్రశాంతంగా సాగిపోతుంది! ప్రయత్నించి చూడండి.

**మోచేతికి మంచి సపోర్ట్**

చేయి లాగడం.. భుజం నొప్పి సమస్యలకు ఆర్మ్ రెస్ట్ ప్యాడ్‌ను వాడొచ్చు. ఇది చేతికి, భుజానికి మంచి సపోర్ట్ ఇస్తుంది. దీన్ని టేబుల్, ఆఫీస్ డెస్క్‌కు సులభంగా అమర్చుకోవచ్చు. దీంట్లో ఉండే మెమరీ ఫోమ్ మెత్తగా ఉండి, మన చేతిమీద ఒత్తిడిని తగ్గిస్తుంది. దీంతో మెడ, చేతులు, భుజాల మీద ఎక్కువ స్ట్రెయిన్ పడదు. ఇది వాడేటప్పుడు చాలా సౌకర్యంగా అనిపిస్తుంది. ప్యాడ్‌ను 180 డిగ్రీల్లో ఎటైనా తిప్పుకోవచ్చు. కుడి, ఎడమ చేతులకు అనుకూలంగా దీన్ని మార్చుకోవచ్చు. ఐప్యాడ్‌లపై డ్రాయింగ్స్ వేసేవారికి కూడా చక్కగా ఉపయోగపడుతుంది. దీన్ని బ్యాగులో పెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఎప్పుడైనా అవసరం లేకపోతే పక్కకు తిప్పి పెట్టుకోవచ్చు.

**ఫ్యాడ్ ధర రూ.999**

**దొరుకు చోటు:** https://bit.ly/3VoXy8m

**కాళ్ల తిమ్మిర్లకు చెక్**

**19**

ఇంటి నుంచి పని చేసేవారికి, ఆఫీసులో గంటల తరబడి కూర్చునే వారికి ఎర్గోనామిక్ ఫుట్‌రెస్ట్ చక్కని ఆప్షన్. వెన్ను, కాళ్లకు మంచి సపోర్ట్ ఇస్తుంది. కూర్చునే భంగిమ మెరుగుపడుతుంది. పాదాలు, కాళ్లు, వెన్నుకు సరైన సపోర్ట్ దొరుకుతుంది. కుర్చీలో కూర్చుని కాళ్లు దీనిపైన పెట్టుకోవచ్చు. ఈ ఫుట్‌రెస్ట్‌ను మనకు నచ్చిన విధంగా మార్చుకోవచ్చు. ఎత్తును ఆరు రకాలుగా అడ్జెస్ట్ చేసుకునే వీలుంది. సోఫా మీద కూర్చున్నప్పుడు కూడా చక్కగా వాడుకోవచ్చు. ఫుట్‌రెస్ట్ మధ్యలో ఉన్న 'మసాజ్ రోలర్స్'తో పాదాలను మసాజ్ చేసుకోవచ్చు కూడా. స్టాండ్ కింద ఉన్న యాంటి స్లిప్ ప్యాడ్స్.. ఫుట్‌రెస్ట్ జారకుండా పట్టుకుంటాయి. సైజు చిన్నగా ఉండటంతో ఎక్కడికైనా సులభంగా తీసుకెళ్లవచ్చు.

**ఫుట్‌రెస్ట్ ధర రూ.1549**

**దొరుకు చోటు:** https://bit.ly/4p7aCNw

**మణికట్టు పట్టు తప్పకుండా!**

**20**

కంప్యూటర్, ల్యాప్‌టాప్.. దేనిపై పని చేస్తున్నా మౌస్ వాడకం అనివార్యం. ఈ క్రమంలో చేతి మణికట్టు నొప్పి, కీళ్ల సమస్యలు మామూలే. ఈ ఇబ్బంది నుంచి బయటపడేందుకు రిస్ట్ రెస్ట్ ప్యాడ్స్‌ను వాడొచ్చు. ఈ జెల్ మెమొరీ ఫోమ్ ప్యాడ్స్ ఎలాంటి నొప్పి లేకుండా ఎక్కువసేపు పనిచేసేందుకు ఉపయోగపడతాయి. ఇవి చేతికి చక్కని సపోర్ట్ ఇస్తాయి. టైప్ చేసేటప్పుడు, మౌస్ వాడేటప్పుడు చేతిని ఒకే పొజిషన్‌లో ఉంచుతాయి. దీంతో కీళ్లపై ఎక్కువ ఒత్తిడి పడదు.


# ఆడబిడ్డల ఆత్మగౌరవానికి భంగం





దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని అన్నారు విద్యావేత్త కొఠారి. ఆయన చెప్పినట్టు దేశ భవిష్యత్తు బాగుండాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి. కానీ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కూడా అందడం లేదు. ముఖ్యంగా విద్యార్థినులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటుండటం శోచనీయం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో టాయిలెట్స్ కొరత ప్రధానమైనది. ఇటీవల విడుదలైన యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ (యూడైస్) 2024-2025 నివేదిక కూడా ఇదే విషయాన్ని నొక్కిచెప్పింది. ఈ సమస్య విద్యార్థుల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, వారి విద్యాభ్యాసంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతున్నది. యూడైస్ నివేదిక ప్రకారం.. తెలంగాణలో మొత్తం 29,421 కో-ఎడ్యుకేషన్ పాఠశాలలున్నాయి. ఇందులో దాదాపు 1,752 పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ లేకపోవడం మన విద్యావ్యవస్థ దుస్థితికి అద్దం పడుతున్నది. 1,100 పాఠశాలల్లో టాయిలెట్స్ ఉన్నప్పటికీ అవి నిరుపయోగంగా మారాయి. ఈ సమస్య బాలికలకే పరిమితం కాలేదు. బాలురు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొంటున్నారు. సుమారు 4,069 పాఠశాలల్లో బాలురకు టాయిలెట్స్ లేవు. 1,400 పాఠశాలల్లో ఉన్నప్పటికీ నిరుపయోగమే. ప్రభుత్వ పాఠశాలల పట్ల సర్కారు నిర్లక్ష్యాన్ని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. టాయిలెట్స్ లేకపోవడంతో చాలా మంది విద్యార్థినులు నీళ్లు తాగేందుకు జంకుతున్నారు. ఆరుబయట టాయిలెట్స్‌కు వెళ్లాల్సి వస్తుందనే భయంతో విద్యార్థినులు నీళ్లు తాగడం మానేస్తున్నారు. దీని వల్ల విద్యార్థినులు డీహైడ్రేషన్, మూత్ర సంబంధిత సమస్యల బారినపడుతున్నారు. ముఖ్యంగా బాలికలు యుక్త వయసులో ఉన్నప్పుడు వ్యక్తిగత పరిశుభ్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉంటుంది. సరైన టాయిలెట్స్ లేని కారణంగా వారు పాఠశాలకు వెళ్లడానికి ఇష్టపడటం లేదు. రుతుస్రావ సమయంలో వారి కష్టాలు వర్ణనాతీతం. చాలామంది పాఠశాలలకు గైర్హాజరవుతున్నారు. ఇది వారి విద్యాభ్యాసానికి పెద్ద అడ్డంకిగా మారుతున్నది.

బాలికల డ్రాపౌట్స్‌కు ఇది కూడా ఒక కారణం. విద్యార్థినులే కాదు, ఉపాధ్యాయినులూ ఇదే సమస్యను ఎదుర్కొంటున్నారు. విద్యాహక్కు చట్టం-2009 ప్రకారం విద్యార్థులకు ప్రభుత్వం నాణ్యమైన విద్యతో పాటు భద్రత, భోజనం, ఆరోగ్యం కల్పించాలి. కానీ, ఇవేవీ రాష్ట్రంలో అమలు కావడం లేదని యూడైస్ నివేదికను చూస్తే అర్థమవుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్సీ, ఎస్టీ, బలహీనవర్గాల పిల్లలే ఎక్కువగా చదువుకుంటారు. ప్రభుత్వ పాఠశాలలను నిర్లక్ష్యం చేస్తే ఈ వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసినట్టే విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. విద్యారంగానికి బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకపోవడమే ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడానికి ప్రధాన కారణం. తాము అధికారంలోకి వస్తే విద్యారంగానికి బడ్జెట్‌లో 15 శాతం నిధులు కేటాయిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చాక 7.57 శాతం నిధులే కేటాయించి పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసింది. విద్యాశాఖను తన దగ్గరే పెట్టుకున్న ముఖ్యమంత్రే పాఠశాలల్లో నెలకొన్న సమస్యలకు బాధ్యత వహించాలి. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తే విద్యారంగం సమస్యలు పరిష్కారమైనట్టేనని భావిస్తున్న ప్రభుత్వ ఆలోచన విధానం మారాలి. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించినప్పుడే విద్యారంగం సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమవుతాయి. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో చర్చలు జరిపినట్టే.. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలతోనూ ప్రభుత్వాలు చర్చలు జరపాలి. అప్పుడే క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలు పాలకులకు తెలుస్తాయి. తద్వారా ఆ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుంది. పాఠశాలల్లో టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థినుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతున్నది. పాఠశాలల్లో సురక్షితమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యత. టాయిలెట్స్ సమస్యను పరిష్కరించకపోతే, అది విద్యావ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఈ సమస్యను నిర్లక్ష్యం చేయడమంటే భవిష్యత్తు తరాల ఆరోగ్యంతో చెలగాటమాడటమే కాదు, విద్యను నిర్లక్ష్యం చేయడమే. పేద విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలంటే పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి. విద్యార్థి సంఘాలతోపాటు విద్యావేత్తలు ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

# తుంటికి తక్షణ రక్షణ.. శస్త్రచికిత్సలో అత్యాధునిక పద్ధతులు







**సర్జరీ తర్వాతి రోజే నడిచే వెసులుబాటు**

తుంటి ఎముకలుసాధారణంగా చాలా బలంగా ఉంటాయి. అంటే ఈ తుంటి ఎముకలు అంత సులువుగా దెబ్బతినవు. యుక్త వయసు వారిలో ఏదైనా పెద్ద ప్రమాదాల్లో గాయాలకు గురైనప్పుడు తప్ప తుంటి ఎముకలు విరగడం అన్నది జరగదు. నడుచుకుంటూ ప్రమాదవశాత్తు కింద పడటం, మెట్లు దిగుతూ జారిపడిన సందర్భాల్లో సాధ్యమైనంత వరకు తుంటి విరగదు. కానీ, వయసు పైబడిన వారిలో అంటే 60-70 ఏండ్లు దాటిన వారి పరిస్థితి ఇందుకు భిన్నంగా ఉంటుంది. అలా నడుస్తూ కిందపడినా తుంటి ఎముక విరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకలు బలహీనం కావడమే పెద్ద వయసులో తుంటి ఎముక దెబ్బతింటే వాళ్లు కూర్చున్న చోటు నుంచి, పడుకున్న చోటు నుంచి పైకి లేవలేరు. నడవ లేరు కూడా! తుంటి ఎముక విరిగిన వారికి సరైన చికిత్స అందించకపోతే వాళ్లు మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల శరీరంలో కదలికలు లేకపోవడంతో కొత్త రోగాలు పలకరిస్తాయి. అయితే ఇలాంటి రోగులకు గతంలో చికిత్స చేయాలంటే కూడా వయసు కారణంగా కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. వాటిని అధిగమించి చికిత్స అందించేలోపు రోగులు ప్రాణాపాయస్థితిలోకి వెళ్లే పరిస్థితి ఉండేది. కానీ, ఇప్పుడు అలాంటి సమస్యలను అధిగమించేందుకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయని చెబుతున్నారు ఆర్థో వైద్య నిపుణులు. సర్జరీ జరిగిన మరుసటి రోజే రోగి లేచి స్వతహాగా నడవవచ్చుంటున్నారు. తుంటి ఎముక శస్త్ర చికిత్సలో వచ్చిన అత్యాధునిక వైద్య పద్ధతులు ఏమిటి? వాటి వల్ల రోగికి కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తదితర అంశాలను నేటి ఊపిరిలో తెలుసుకుందాం. యుక్తవయసు వారిలో కంటే 60-70 ఏండ్లు దాటిన వృద్ధుల్లో ఎముకలు చాలా బలహీనంగా ఉంటాయి. దీనికి ప్రధాన కారణం వయసు పెరిగే కొద్దీ ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోతూ ఉంటుంది. ఇలా ఎముకల్లో క్యాల్షియం తగ్గిపోవడాన్నే వైద్య పరిభాషలో 'ఆస్టియోపొరోసిస్' అంటారు. దీనివల్ల వృద్ధులు నడుస్తూ కిందపడిపోయినా లేక తేలికపాటి గాయాలైనా కూడా వారిలో ఎముకలు విరిగిపోయే ప్రమాదం ఎక్కువ. ముఖ్యంగా వృద్ధులు నడుస్తూ కాలు జారి కింద పడటం, లేదా తట్టు తగిలి పడటం, బాత్రూమ్‌లో జారి పడటం లాంటివి జరిగినప్పుడు వారిలో తుంటి ఎముక విరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

01

**ప్రాణాల మీదికి..**

సాధారణంగా తుంటి విరిగిన రోగులు మంచానికే పరిమితమవుతారు. సకాలంలో శస్త్రచికిత్స చేయకపోతే వారు లేచి నడవలేరు, కూర్చోలేరు. దీంతో శరీరంలో కదలికలు లేక, మంచానికే పరిమితమవుతారు. దీనివల్ల బెడ్‌సోర్స్ వచ్చి, రోగి మరింత బలహీనమవుతాడు. శరీరంలో కదలికలు లేకపోవడంతో జీవక్రియలు నిలిచిపోయి గుండె, కాలేయం, ఊపిరితిత్తులు లాంటి ప్రధాన అవయవాల పనితీరు మందగించి రోగి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతుంది.

**అన్నీ కలిసొస్తేనే..**

తుంటి ఎముక విరిగినప్పుడు గతంలో జరిపే శస్త్రచికిత్సల్లో ఇంప్లాంట్స్‌ను వేసి ఎముకలను అతికించేవారు. అయితే వయసు కారణంగా రోగి ఎముకలు బలహీనంగా ఉండటం వల్ల తుంటి ఎముక డొల్లగా మారి, ఇంప్లాంట్‌కు వేసిన స్క్రూలు ఊడిపోవడం, ఎముక మళ్లీ విరిగిపోవడం జరిగి శస్త్రచికిత్సలు విఫలమయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండేవి. అంతే కాకుండా రోగికి శస్త్రచికిత్స చేయాలంటే అందుకు సంబంధించిన కొన్ని ప్రాథమిక వైద్యపరీక్షలు చేయాల్సి ఉంటుంది. అందులో ముఖ్యంగా గుండె పరీక్ష, బీపీ, షుగర్, కాలేయం, కిడ్నీ తదితర అవయవాల పనితీరుకు సంబంధించిన పరీక్షలు చేయాల్సి ఉంటుంది. అయితే వృద్ధుల్లో చాలామందికి కొన్ని అనారోగ్య సమస్యలు ఉండటం వల్ల%ౌ% ముందుగా వాటికి చికిత్స చేయాల్సి వచ్చేది. అన్నీ కుదురుకున్న తరువాతే తుంటికి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చేది. దీంతో పుణ్యకాలం కాస్తా గడిచి.. రోగి ఆరోగ్యం మరింత దెబ్బతినేది. కొన్ని సందర్భాల్లో శస్త్ర చికిత్స చేసేలోపే రోగి మృత్యువాతపడేవాడు. వీటన్నింటినీ అధిగమించడానికి హిప్ ఫ్రాక్చర్ సర్జరీల్లో అత్యాధునిక పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి.

**ఆధునిక చికిత్సా పద్ధతులు**

తుంటి ఎముక విరిగిన రోగులకు అత్యాధునిక చికిత్సా పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. అందులో ముఖ్యంగా 5 విధానాలు ఉన్నాయి. 1. టైమ్ టు థియేటర్ 2. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ 3. అనస్తీషియా అండ్ పెయిన్ మేనేజ్‌మెంట్ 4. అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్ 5. అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్

**టైమ్ టు థియేటర్**

తుంటి ఎముక విరిగిన రోగికి నిర్ణీత సమయంలో చికిత్స అందించాలి. అంటే 48 గంటల్లో శస్త్రచికిత్స చేయాలి. ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన ఆధునిక పద్ధతిలో రోగికి వేరే ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నప్పటికీ, వాటికి చికిత్స అందిస్తూనే మరో పక్క తుంటికి శస్త్రచికిత్స చేస్తారు. ఇలా చేయడం వల్ల రోగికి వైకల్యంతోపాటు ప్రాణాపాయం తగ్గినట్లు పలు అధ్యయనాల్లో వెల్లడైంది. కాంప్రహెన్సివ్ ఆర్థో జరియాట్రిక్ కేర్ : వయసు పైబడిన వారిలో ఏదో ఒక అనారోగ్య సమస్య ఉండటం సర్వసాధారణం. అందుకని ఆధునిక పద్ధతిలో జరియాట్రిషన్ పర్యవేక్షణలో శస్త్రచికిత్సకు ముందు, సర్జరీ సమయంలో, ఆ తరువాత కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ వయసురీత్యా ఉన్న అనారోగ్య సమస్యలకు చికిత్స అందించడం జరుగుతుంది. అనస్తీషియా, పెయిన్ మేనేజ్‌మెంట్ : తుంటి విరిగిన రోగులకు తీవ్రమైన నొప్పి ఉంటుంది. రోగులు అటూ, ఇటూ కదల్లేని పరిస్థితి. దీనివల్ల అప్పటికే ఉన్న గుండె సమస్యలు లేదా కిడ్నీ, కాలేయ సమస్యలు వంటివి మరింత తీవ్రమవుతాయి. అందుకని పెయిన్ రిలీవింగ్ పద్ధతులైన ఫేసియా, ఇలియకా బ్లాక్, రీజినల్ బ్లాక్ చికిత్స అందించడం జరుగుతుంది. దీనివల్ల రోగిలో నొప్పిని తగ్గించడంతో పాటు నొప్పి నివారణ కోసం అందించే మందుల డోస్‌ను తగ్గించడం జరుగుతుంది. ఇలా ఔషధాల డోస్ తగ్గించడంతో దుష్ప్రభావాలు కూడా తగ్గుతాయి.

**అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్**

తుంటి ఫ్రాక్చరైన రోగి మంచానికే పరిమితమవడం ఒకప్పటి మాట. ఇప్పుడు ఆ అవసరం లేదు. సర్జరీ జరిగిన రెండో రోజు నుంచే రోగి అటూ ఇటూ కదలడం, లేచి నిలబడటం, నడవటం లాంటివి చేయవచ్చు. ఫిజియోథెరపిస్టుల సహకారంతో రోగిని కచ్చితంగా నడిపించడమే ఈ అడ్వాన్స్‌డ్ రిహాబిలిటేషన్.

**సెకండరీ ప్రివెన్షన్**

తుంటి ఆపరేషన్ తరువాత రోగి బాగానే నడుస్తున్నాడు కదా అని నిర్లక్ష్యం చేస్తే రెండో వైపు తుంటి విరిగే అవకాశం ఉంటుంది. ఎందుకంటే వయసు వల్ల వచ్చే ఆస్టియోపొరాసిస్ వల్ల ఎముకలు బలహీనపడతాయి. అందుకని సర్జరీ తరువాత ఆస్టియోపొరాసిస్ చికిత్స తప్పనిసరి. దీని వల్ల ఎముకలు దృఢంగా తయారవుతాయి.

**అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్**

అడ్వాన్స్‌డ్ ఇంప్లాంట్స్‌లో రెండు పద్ధతులు ఉన్నాయి. 1.ట్రామా సిమ్ 2. డ్యుయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్

1. ట్రామాసిమ్ పద్ధతి : సాధారణ పద్ధతిలో అయితే సర్జరీ చేసేటప్పుడు బలహీనమైన ఎముకను ఇంప్లాంట్ (రాడ్)తో బిగిస్తారు. అయితే సర్జరీ తరువాత రోగి నడిచేటప్పుడు ఈ ఇంప్లాంట్ కదలికకు గురై చికిత్స విఫలమయ్యే అవకాశాలు ఎక్కువ. అందుకని ట్రామాసిమ్ పద్ధతిలో ఎముకను ఇంప్లాంట్ కదలకుండా గట్టిగా పట్టుకునే విధంగా బోన్ సిమెంట్‌ను ఇంజక్ట్ చేస్తారు. దీని వల్ల ఎముక, ఇంప్లాంట్, సిమెంట్ కలిసి ఒక బలమైన నిర్మాణంగా మారుతుంది. ఫలితంగా శస్త్రచికిత్స జరిగిన రెండో రోజు నుంచే లేచి నడిచే విధంగా రోగి బరువును శస్త్రచికిత్స చేసిన ఎముక మోయగలుగుతుంది.


2. డ్యుయల్ మొబిలిటీ హిప్ రీప్లేస్‌మెంట్ : వృద్ధులు కిందపడి గాయాలైనప్పుడు కొన్ని సందర్భాలలో తుంటి ఎముక పూర్తిగా దెబ్బతింటుంది. అలాంటప్పుడు తుంటి మార్పిడి చేయాల్సి వస్తుంది. అయితే సాధారణంగా తుంటి మార్పిడి చేసినప్పుడు కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశం ఉంటుంది. అదే డ్యుయల్ మొబిలిటీ పద్ధతిలో అయితే ఇలా కృత్రిమ కీళ్లు తొలగిపోయే అవకాశాలు చాలా తక్కువ.



# ఆర్ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ అంటే..

పిల్లల పెంపకం మా అన్నయ్య పాపకు తొమ్మిది నెలలు. వారం రోజుల క్రితం బాగా దగ్గు, జలుబు, జ్వరం వచ్చింది. మూడు రోజుల తర్వాత ఎగపోత మొదలైంది. న్యుమోనియా అనుకొని హాస్పిటల్‌కి తీసుకెళ్లాం. వైద్యులు న్యుమోనియా కాదన్నారు. అయిదు రోజులు హాస్పిటల్‌లో ఉన్నాం. ఆర్ఎస్‌వీ ఇన్‌ఫెక్షన్ వల్ల ఇలా అవుతున్నదని చెప్పారు. అసలు ఆర్ఎస్‌వీ అంటే ఏమిటి? దానిని టీకాలతో నివారించలేమా? రెస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్ (ఆర్ఎస్‌వీ) వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్‌ని 'బ్రాంకియోలైటిస్' అంటారు. ఇది ఏడాదిలోపు చిన్న పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. పెద్దలకూ రావొచ్చు. కానీ, సాధారణ జలుబులాగా ఉంటుంది. వయసు ఎంత తక్కువగా ఉంటే అంత ఎక్కువ ప్రభావం చూపుతుంది. ఒకటి, రెండేళ్ల పిల్లల్లో దాదాపు పది రోజులు ఇన్‌ఫెక్షన్ ఉంటుంది. మూడు నాలుగు రోజుల తర్వాత దీని లక్షణాల తీవ్రత పెరుగుతుంది. దగ్గు, జలుబు, జ్వరంతో ఖంగు ఖంగుమని ఏకధాటిగా దగ్గుతుంటారు. కొంతమంది పిల్లల్లో ఆయాసం వస్తుంది. ఆక్సిజన్ లెవెల్ తగ్గుతుంది. మూడు నాలుగు రోజులు అలా ఉండి తగ్గుతుంది.

# తిరుమలలో ప్రత్యేక దర్శనాలు రద్దు ఎప్పటి నుంచి ఎందుకో తెలుసా..!



తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి తన మార్క్ చూపిస్తున్నారు శ్యామలరావు. సీఎం ఆదేశాలతో తిరుమల కొండపై ప్రక్షాళన చేపట్టారు. ముప్పై రోజుల పాటు వరుస తనిఖీలు నిర్వహించారు. తిరుమల పవిత్ర దగ్గర నుంచి.. భక్తుల దర్శన సమస్యల వరకు. లడ్డూ క్వాలిటీ మొదలుకుని.. ఐటీ లోపాల వరకు. ఇలా అన్ని విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఆయన.. కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. తాజాగా తిరుమల శ్రీవారి ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి ఆర్జిత సేవలు, బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను అక్టోబరు 3 నుండి 12వ తేదీ వరకు టీటీడీ రద్దు చేసింది. శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తిరుమల శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలలో స్వామి వారి వాహన సేవలు వీక్షించేందుకు తిరుమలకు సామాన్య భక్తులు సాధారణం కంటే ఎక్కువ సంఖ్యలో హాజరు అవుతారని భావిస్తున్న టీటీడీ, ఈ నిర్ణయాన్ని ప్రకటించింది.శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు సంతృప్తికరంగా దర్శనం కల్పించేందుకు బ్రహ్మోత్సవాలలో బ్రేక్ దర్శనాలు, వివిధ ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఇందులో భాగంగానే బ్రహ్మోత్సవాలు కు అంకురార్పణ జరిగే అక్టోబరు 3 నుండి 12 చక్రస్నానం నిర్వహించేంత వరకు ప్రతి రోజు వయో వృద్ధులు, దివ్యాంగులు, చిన్న పిల్లల తల్లిదండ్రులకు ప్రత్యేక దర్శనాలను సైతం టీటీడీ రద్దు చేసింది. వీఐపీ బ్రేక్ దర్శనాలను ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే టీటీడీ పరిమితం చేసింది. భక్తులు ఈ విషయాన్ని గుర్తించి సహకరించాలని టీటీడీ కోరుతోంది.ఇదిలావుంటే, శ్రీవారి దర్శన టికెట్ల విషయంలో అక్రమాలు జరుగుతున్నాయని టీటీడీ గుర్తించింది. ఆన్‌లైన్ సేవా టికెట్లు, దర్శనం టికెట్లకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేయాలని యోచిస్తోంది. అలా చేయడం వల్ల అక్రమాలు అరికట్టవచ్చని భావిస్తున్నారు. అలాగే టీటీడీకి వెన్నుముకగా ఉన్న ఐటీ వ్యవస్థను వేగవంతం చేసేందుకు జియో, టిసిఎస్ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతున్నారు. రానున్న రోజుల్లో తిరుమల మరింత కొత్తగా కనిపించడం ఖాయమంటున్నారు ఈవో శ్యామలరావు. తిరుమల పవిత్రతను కాపాడుతూనే.. అద్భుత కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు ఈవో.

# పవన్ మార్క్ గ్రామ పాలనకు పూర్వ వైభవం



జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిప్యూటీ సీఎంగా తనదైన ముద్ర వేస్తున్నారు. పంచాయతీరాజ్ మంత్రిగా గ్రామ సీమలను సిరుల సీమలుగా మార్చేందుకు ఆయన చేస్తున్న ప్రయత్నాల్లో మొదటి అడుగు బలంగా పడుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభల్ని నిర్వహిస్తున్నారు. ఈ గ్రామసభల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా పాల్గొంటోంది. గ్రామాల్లో సమస్యల పరిష్కార లక్ష్యంగా ఈ సభలు జరగనున్నాయి.గత ఐదేళ్ల కాలంలో పంచాయతీల్ని..గ్రామ పాలనను.. గ్రామాల అస్థిత్వాన్ని వైసీపీ సర్కార్ ప్రశ్నార్థకం చేసింది. సచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చి గ్రామ పాలనకు అర్థం లేకుండా చేసింది. పాలనలో గ్రామీణ వ్యవస్థల ప్రమేయం లేకుండా చేయడం.. పెద్ద ఎత్తున నిధుల్ని మళ్లించడంతో గ్రామాల్లో సమస్యలు పెరిగిపోయాయి. నీటి అవసరాలు తీర్చడానికి మోటార్లకు రిపేర్లు చేయించేందుకూ సర్పంచ్‌ల వద్ద డబ్బులు ఉండేవి కావు.మరో వైపు ఉపాధి హామీ పథకం నిధులతోనూ రాజకీయమే చేశారు. తమ పార్టీ కార్యకర్తలకు అవసరం అని.. లేపోని భవనాలను నిర్మించి ఉపాధి హామీ నిధుల్ని దుర్వినియోగం చేశారు. ఆ భవనాల కాంట్రాక్టుల్ని తీసుకుని వైసీపీ నేతలు సంపాదించుకున్నారు. గ్రామాల్లో అసలు రోడ్లే వేయలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సమస్యలు ఉన్నాయి. అన్నింటినీ గ్రామ సభల ద్వారా పరిష్కరించడం .. ఇప్పటికిప్పుడు సాధ్యం కాకపోవచు కానీ ఆ సమస్యల పరిష్కారానికి ఓ మార్గం అంటూ ఈ గ్రామసభల ద్వారా ఏర్పడుతుంది. ప్రజలు కోరుకునేది కూడా ఇదే. పవన్ కల్యాణ్ ఆ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీరాజ్ శాఖలో పవన్ మార్క్ ప్రారంభమయిందని అనుకోవచ్చు.

# కాంగ్రెస్‌కు మరో 25 సీట్లు వస్తే రాహుల్ ప్రధాని అయ్యేవారు ఖర్గే



పార్లమెంటు ఎన్నికల ఫలితాల్లో కొన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి మరో 25 స్థానాలు వచ్చి ఉంటే, రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేవారని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తెలిపారు.జమ్మూలో గురువారం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. ఫలితాలు ప్రతికూలంగా వచ్చినా ప్రధాని మోదీ అహంకారం ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదా తొలగించి, ఏ ఎన్నికలు నిర్వహించకపోవడంతో ఇక్కడున్న లెఫ్టినెంట్ గవర్నర్ ఓ మహారాజులా మారారని ఖర్గే ధ్వజమెత్తారు. ఒక నియంత సంపూర్ణ మెజార్టీతో కేంద్రంలో మళ్లీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే ఇండియా కూటమి సాధించిన అతిపెద్ద విజయంగా పేర్కొన్నారు. కశ్మీర్‌తో తనది రక్తసంబంధమని చెప్పిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ.. శ్రీనగర్‌లో ఓ హోటలుకు వెళితే జమ్మూకశ్మీర్ ప్రజలంటే మీకు ఇష్టమా? అని ఓ వ్యక్తి అడిగిన ప్రశ్న చికాకు కలిగించిందన్నారు. "నాకు ఇక్కడి ప్రజలంటే ఇష్టం లేదు.. ప్రేమ ఉంది" అని తాను బదులిచ్చినట్లు తెలిపారు.మోదీ బాడీలాంగ్వేజీ మారింది : రాహుల్‌పార్లమెంటు ఎన్నికల ఫలితాల తర్వాత ప్రధాని మోదీ బాడీలాంగ్వేజీ, ఆత్మవిశ్వాసంలో గణనీయమైన మార్పు వచ్చిందని రాహుల్‌గాంధీ తెలిపారు. రాజ్యాంగానికి మోదీ తల వంచేలా చేయడం కాంగ్రెస్ కార్యకర్తల ఘనతే అన్నారు. శ్రీనగర్‌లో పార్టీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తన కుటుంబం ఈ ప్రాంతం నుంచే వచ్చిందని, జమ్మూకశ్మీర్ ప్రజల తరఫున దిల్లీలో ఓ సిపాయిలా నిలబడతానన్నారు. "పార్టీకి కష్టకాలంలో కొందరు జెండా కింద పడేసి పారిపోయారు. కార్యకర్తలు మాత్రం నిలబడి బుల్లెట్లు, దాడులు ఎదుర్కొన్నారు" అని కాంగ్రెస్ మాజీ నేత గులాం నబీ ఆజాద్ పేరెత్తకుండా రాహుల్ వ్యాఖ్యలు చేశారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించడమే కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి ప్రాధాన్యమని స్పష్టం చేశారు.

# వైకాపాలో మార్పులు.. చేర్పులు

రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, చెవిరెడ్డి భాస్కరరెడ్డిటెక్కలిలో దువ్వాడ ఔట్.. పేరాడకు బాధ్యతలుఈనాడు, అమరావతి: ఎన్నికల్లో ఘోర పరాజయం తర్వాత వైకాపాలో ఇప్పుడు కొన్ని మార్పులు..చేర్పులకు ఆ పార్టీ అధ్యక్షుడు జగన్ సిద్ధమయ్యారు.పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులుగా మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి(రాయచోటి), మాజీ ఎమ్మెల్సీ వేంపల్లి సతీష్‌రెడ్డి(పులివెందుల), మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి(చంద్రగిరి) గురువారం నియమితులయ్యారు. వీరికి రాష్ట్రస్థాయిలో కొన్ని జిల్లాల పార్టీ సమన్వయ బాధ్యతలను అప్పగించనున్నారు. వీటితోపాటు మరికొన్ని మార్పుల వివరాలను వైకాపా కేంద్ర కార్యాలయం గురువారం రాత్రి ప్రకటించింది. పార్టీ ఏలూరు జిల్లా అధ్యక్ష పదవికి, పార్టీకి ఇటీవలే ఆళ్ల నాని రాజీనామా చేశారు. దీంతో ఏలూరు జిల్లా అధ్యక్ష పదవిని కైకలూరు మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావుకు అప్పగించారు. టెక్కలి నియోజకవర్గ పార్టీ బాధ్యుడిగా ఉన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌పై వేటు వేశారు. ఆ నియోజకవర్గ బాధ్యతను పేరాడ తిలక్‌కు అప్పగించారు. కొంతకాలంగా శ్రీనివాస్ కుటుంబ వ్యవహారం రచ్చకెక్కిన సంగతి తెలిసిందే.వైకాపా అనుబంధ విభాగాల్లోనూ మార్పు చేశారు. ఆయా విభాగాల రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన వారు.. యువజన విభాగం- రాష్ట్ర అధ్యక్షుడిగా జక్కంపూడి రాజా, బీసీ విభాగానికి ఎమ్మెల్సీ రమేశ్‌యాదవ్, ఎస్సీ విభాగం- మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు, చేనేత విభాగం- గంజి చిరంజీవి, విద్యార్థి విభాగానికి పానుగంటి చైతన్యను నియమించారు.

# 14 గంటల తర్వాత ఎఫ్ఐఆర్ ఎందుకు నమోదు చేశారు? సుప్రీం కోర్టు సీరియస్!




కోల్‌కతాలో డాక్టర్ అత్యాచారం, హత్య కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని తీవ్రంగా మందలించింది. 14 గంటల తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు కావడానికి కారణమేమిటని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. కాలేజీ ప్రిన్సిపాల్ నేరుగా వచ్చి చర్యలు తీసుకోవాల్సి ఉందని, 30 ఏళ్లలో ఇలాంటి కేసు చూడలేదని సుప్రీం కోర్టు ఎవరిని కాపాడుతోంది. ఈ కేసును వైట్‌వాష్ చేసేందుకు ప్రయత్నించారని అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. విచారణ నిబంధనలను పట్టించుకోలేదు. ఘటనను కప్పిపుచ్చే ప్రయత్నం చేశారు. ఈ విషయంలో ఆసుపత్రి పాలకవర్గంపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ ప్రశ్నించారు.కోల్‌కతాలోని ఓ ఆసుపత్రిలో మహిళా వైద్యురాలిపై అత్యాచారం-హత్య ఘటనపై దర్యాప్తునకు సంబంధించి సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) సుప్రీంకోర్టులో స్టేటస్ రిపోర్టును సమర్పించింది . ఈ ఘటన దేశవ్యాప్తంగా వైద్యుల సమ్మెకు దారి తీసింది. భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారిస్తోంది. దేశం మరో అత్యాచారం కేసు కోసం వేచి ఉండదని, వైద్యులు తిరిగి విధుల్లోకి రావాలని విజ్ఞప్తి చేసింది. ఆసుపత్రులలో వారి భద్రతకు భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చింది. ఇందు కోసం నేషనల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. కేసు డైరీ హార్డ్ కాపీని సుప్రీంకోర్టు కోరింది. ఈ కేసులో తదుపరి విచారణ సెప్టెంబర్ 5న జరగనుంది. విచారణ సందర్భంగా, బెంగాల్ ప్రభుత్వ న్యాయవాది కపిల్ సిబల్, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మధ్య వాదోపవాదాలు జరిగాయి. మా నాయకులకు వ్యతిరేకంగా మాట్లాడే వారి వేళ్లు నరికేస్తానని బెంగాల్ మంత్రి ఒకరు చెబుతున్నారని సొలిసిటర్ జనరల్ కోర్టుకు నివేదించారు. దీనిపై న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలు కూడా కాల్పులు జరపాలని మాట్లాడుతున్నారని అన్నారు. ఇరువురి వాదనలు విన్న తర్వాత, అన్ని రకాల చర్యల నుంచి రక్షణ కల్పిస్తామని, మీరు తిరిగి విధుల్లో చేరాలని సీజేఐ డీవై చంద్రచూడ్ వైద్యులకు విజ్ఞప్తి చేశారు.

"న్యాయం, వైద్యం ఆపలేం. మనం కూడా పని వదిలేసి సుప్రీంకోర్టు బయట కూర్చుంటామా? డాక్టర్లు 13 రోజులుగా పని చేయడం లేదు. ఇది సరికాదు. దూర ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. వారి ప్రాణాలను కాపాడాల్సి బాధ్యత వైద్యులపై ఉంది" అని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ అన్నారు.వైద్యుల భద్రత కోసం జాతీయ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, డిస్ట్రెస్ కాల్ సిస్టమ్‌ను రూపొందించడం వంటి సూచనలు అందించామని సీజేఐ డీవై చంద్రచూడ్ అన్నారు అలాంటి సూచనలన్నింటినీ టాస్క్‌ఫోర్స్ పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు. శాంతియుత నిరసనలపై బలప్రయోగం చేయవద్దని గత విచారణలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరామని, నిరసనను అనుమతించే లేదా తిరస్కరించే రాష్ట్ర హక్కును హరించలేదని స్పష్టం చేయాలని సీజేఐ అన్నారు.బెంగాల్ ప్రభుత్వం తరఫు న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసహజ మరణాల కేసుల్లో దర్యాప్తు, ఎఫ్ఐఆర్‌కు ఇప్పటికే కొన్ని మార్గదర్శకాలు ఉన్నాయని, వాటి ప్రకారం పనిచేశామని చెప్పారు. దీనిపై సీజేఐ మాట్లాడుతూ.. ఇది వేరే విషయం.. మృతదేహం దొరికిన 14 గంటల తర్వాత ఎఫ్ఐఆర్ రాశారు. ప్రిన్సిపాల్ వెంటనే ఫిర్యాదు చేసి ఉండాల్సిందని అన్నారు. కాగా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజీనామా చేసిన కొంత కాలం తర్వాత ఆయనను మరో కాలేజీలో నియమించింది బెంగాల్ సర్కార్.ఇక ఈ వ్యవహారంలో దాదాపు పది రోజులుగా మౌనంగా ఉన్న %ఒవీజ% ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ ఎట్టకేలకు స్పందించారు. కోల్‌కతా డాక్టర్ హత్యా వ్యవహారంలో ఆందోళనలు జరుగుతున్న ఈ పది రోజుల వ్యవధిలో దేశంలో తొమ్మిది వందలకు పైగా అత్యాచారాలు జరిగాయని సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తెలిపారు. వీటి పరిష్కారం గురించి ఎక్కడా చర్చ జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచార కేసుల్లో 50 రోజుల్లో విచారణ పూర్తై, శిక్షలు పడే కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అభిషేక్ బెనర్జీ అభిప్రాపడ్డారు. సమగ్ర చట్టం తెచ్చేలా కేంద్రంపై రాష్ట్రాలన్నీ ఒత్తిడి తేవాలని సూచించారు. ఇది కాకుండా ఏం చేసినా అది కేవలం లాంఛనప్రాయంగా ఉంటుందని తప్ప ఎటువంటి ప్రభావమూ ఉండదని ట్వీట్‌లో అభిషేక్ పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో తన మేనత్త మమతా బెనర్జీ తీరుపై అసంతృప్తితో ఉన్నారని ప్రచారం జరుగుతున్నా వేళ అభిషేక్ స్పందన లో కలకలం సృష్టిస్తోంది.మరో వైపు డాక్టర్‌పై అత్యాచారం, హత్య జరిగిన కోల్‌కతాలోని సదరు ఆస్పత్రిలో %జ×ూఖీ% భద్రత ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో %జ×ూఖీ% సిబ్బంది ఆస్పత్రి సెక్యూరిటీ విధుల్లో చేరారు. ఈ ఆస్పత్రిలో %జ×ూఖీ% సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఈ మధ్యే ఆదేశించింది.

# హైదరాబాద్ పునర్నిర్మాత రేవంత్ !



కోటిన్నర మంది ప్రజల్ని కడుపులో పెట్టుకుని పోషిస్తున్న నగరం. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సగం కుటుంబాలకు ఆసరాగా ఉంటున్న నగరం. ఈ నగరం ఎంత బాగుంటే మన రాష్ట్రం ..పొరుగు రాష్ట్రాలు.. తెలుగు ప్రజలు అందరూ బాగుంటారు. ఇక్కడున్న వారికి హైదరాబాద్ చరిత్ర అక్కర్లేదు. భవిష్యత్ మాత్రమే కావాలి. అందమైన హైదరాబాద్.. ఆరోగ్యకరమైన హైదరాబాద్.. ప్రశాంతమైన హైదరాబాద్ కోరుకుంటారు. వర్షం వస్తే మనిగిపోనిది.. విపత్తులొస్తే కడుపులో దాచుకునేది తమ నగరం అని గట్టిగా చెప్పుకోవాలనుకుంటారు. కానీ దురదృష్టవశాత్తూ హైదరాబాద్ సిటీ పెరుగుతున్న కొద్దీ సమస్యలు రెట్టింపు అవుతున్నాయి. స్వార్థ పరుల చేతిలో చిక్కి హైదరాబాద్ విలవిల్లాడుతోంది. ఓ వైపు అభివృద్ధి సూచికలు బలంగా కనిపిస్తున్నాయి.. అదే సమయంలో చేసిన తప్పులూ వెంటాడుతున్నాయి. ఐదేళ్లు.. పదేళ్లుగా చేసిన తప్పులు కాదు.. మూడు, నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న తప్పులు ఇప్పుడు హైదరాబాద్‌ను వెంటాడుతున్నారు. ఆ తప్పులు సరిదిద్దడం అంత తేలిక కాదు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఆ బాధ్యత తీసుకున్నారు. ఆయనకు తెలుసు%ఞా% ఈ ఆ పని అంత సులువైనది.. తేలికైనది కాదని.. ముళ్ల బాటేనని క్లారిటీ ఉంది. అయినా సరే సురక్షిత హైదరాబాద్ కోసం ఆయన మహా యజ్ఞమే ప్రారంభించారు. ఇప్పుడు చూపిస్తున్న పట్టుదలే యజ్ఞం పూర్తయ్యేదాకా కొనసాగించాలి, ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా భరించాలి. అప్పుడే ఆయన పేరు చరిత్రలో నిలిచిపోతుంది.

## అభాగ్య నగరాన్ని మళ్లీ భాగ్యనగరంగా మార్చే ప్రయత్నం

హైదరాబాద్‌ను ప్రపంచంలోనే కీలకమైన నగరంగా రూపుదిద్దాలని రేవంత్ పదవి చేపట్టిన మొదటి రోజు నుంచి ప్రయత్నిస్తున్నారు. లక్ష కోట్లకుపైగా ఖర్చు చేసి మూసీని సుందరీకరించడానికి ప్రణాళికలు వేశారు. హైదరాబాద్‌లో ప్రతి మూలకు మెట్రో వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. అంతకు ముంచి ఫోర్త్ సిటీని కూడా సిద్ధం చేస్తున్నారు. అత్యంత ప్రణళికా బద్ధంగా ఎవరూ ఊహించని విధంగా.. సైబరాబాద్ ను మించిన సిటీగా దాన్ని తీర్చిదిద్దాలనుకుంటున్నారు. రేవంత్ రెడ్డి ఇవన్నీ చేయడానికి కారణం.. పరిపాలనలో.. అభివృద్ధిలో తనదైన ముద్ర వేయాలన్న సంకల్పమే. అయితే ఇవననీ అభివృద్ధి పనులు. ఎవరు అధికారంలో వారు అవన్నీ తామే చేశామని చెప్పుకుంటారు. ఇవాళ రేవంత్ అంతా చేసినా పదేళ్ల తర్వాత ఆయన అధికారం కోల్పోతే తర్వాత వచ్చే పార్టీ అంతా తామే చేశామని చెప్పుకుంటుంది. కావాలంటే పేర్లు కూడా మార్చేసుకుంటారు. కానీ ప్రజల్లో పడే ముద్ర కీలకం. అలాంటి ముద్ర పడాలంటే%ఞా% ముందు రేవంత్ రెడ్డి తాను చేపట్టిన హైదరాబాద్ తప్పుల్ని కరెక్ట్ చేసే పనిని చిత్తశుద్ధితో కొనసాగించారు. హైడ్రా పేరుతో తానే చైర్మన్ గా చేసిన వ్యవస్థకు రంగనాథ్ లాంటి ఐపీఎస్ ఆఫీసర్‌ను నియమించారు. ఇప్పటికీ పూర్తి స్థాయిలో వ్యవస్థ ఏర్పాటు కాలేదు కానీ.. హైడ్రా పవర్ ఏంటో రంగనాథ్ చూపించారు. చెరువు శిఖం భూముల్ని కబ్జా చేసిన వారందరికీ దడ పుట్టించారు.

## ఆరంభశూరత్వం కాదని ప్రజలకు నమ్మకం

చెరువుల్ని కబ్జా చేయడం అనే రోగం.. హైదరాబాద్‌లో రియల్ భూమ్ ప్రారంభమైనప్పటి నుంచి ఊపందుకుంది. హైడ్రా కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన తరవాత రంగనాథ్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు 44 ఏళ్ల కిందట చెరువు పరిస్థితిపై నివేదిక అడిగారు. వారు ఇచ్చిన నివేదిక ప్రకారం 44 ఏండ్లలో చాలా చెరువులు కనుమరుగయ్యాయి. ఇందులో అనేక చెరువులు 60 శాతం, 80 శాతం, కొన్ని చోట్ల వందకు వంద శాతం కబ్జాలకు గురయ్యాయి. ఈ చెరువుల్లో మొదటి దశలో భాగంగా అక్రమ కట్టడాలను అడ్డుకోవాలని హైడ్రా నిర్ణయించింది. రెండో దశలో భవనాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకుని కన్ స్ట్రక్షన్స్ అనుమతులు నిరాకరించడం.. పనులు ఆపేయడం చేశారు. మూడో దశలో చెరువుల పూడిక తీసి వాన నీటిని మళ్లించి పునరుజ్జీవం కల్పిస్తారు. రంగనాథ్ లక్ష్యాల ప్రకారం చూస్తే%ఞా% ఎంతో ఉన్నతంగా ఉంది. అందుకే ప్రజలు సంపూర్ణంగా మద్దతు పలుకుతున్నారు. ఇటీవలి కాలంలో ఓ ప్రభుత్వం చేస్తున్న కరెక్షన్ కు ప్రజలు ఇంత పూర్తి స్థాయిలో మద్దతు పలకడం ఇదే మొదటి సారి. రాజకీయ పార్టీలు.. రాజకీయ నేతలు ప్రతి అడుగుకూ అడ్డం పడతారు.. అది బహిరంగ రహస్యం. ఇప్పటికే పార్టీ ఫిరాయించి వచ్చిన దానం నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆక్రమణల తొలగింపును ఆయన అడ్డుకున్నారు. అయితే అధికారులు పట్టించుకోలేదు. దానం పై కేసు పెట్టారు. ఈ ఘటన తర్వాతా రేవంత్ రెడ్డిపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగింది.

## సొంత కుటుంబం, సొంత పార్టీ ఒత్తిళ్లకూ తలొగ్గకపోతేనే ఫలితం

హైడ్రాకు పూర్తి వ్యవస్థ ఇంకా ఏర్పడలేదు. రేవంత్ ఉన్న పట్టుదల ప్రకారం.. హైడ్రాకు ఉన్న విస్తృతి ప్రకారం ప్రత్యేకంగా నిధులు కల్పించడంతో పాటు మూడు వేల మంది అధికారులు, సిబ్బందిని కేటాయించాలన్న ఆలోచనలో రేవంత్ రెడ్డి ఉన్నారు. ఇప్పటికే దీనిపై ఆయన రంగనాథ్‌తో కలిసి కసరత్తు కూడా చేస్తున్నారు. గొప్ప సంకల్పంతో హైడ్రాను ఏర్పాటు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై, ఒత్తిళ్లకు తలొగ్గక నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్న కమిషనర్ రంగనాథ్‌లపై సహజంగానే కొన్ని వర్గాల్లో వ్యతిరేకత కనిపిస్తోంది. ట్రాన్స్ ఫర్ అయిపోతారని చాలా మంది బెదిరిస్తున్నారు. అదే సమయంలో హైడ్రా సంస్థ అనతికాలంలోనే కబ్జాకోరులకు కంటి మీద కునుకు లేకుండా చేసింది. ఉస్మాన్ సాగర్ పరిధి బఫర్ జోన్‌లో ఓరో స్పోర్ట్ విలేజీలో గ్రీన్ కో సంస్థ అక్రమంగా నిర్మించిన 20 అక్రమ కట్టడాలను హైడ్రా కూల్చివేసింది. గ్రీన్ కో కు ఉన్న పలుకుబడి అంతా ఇంతా కాదు. ముఖ్యమంత్రిగా వ్యక్తిగత రాగద్వేషాలకు అతీతంగా హైడ్రాకు సంపూర్ణ అధికారులతో ఎవరిపైనా ఆపేక్ష చూపించకుండా.. తన పని తాను చేసుకునే అవకాశం కల్పిస్తే%ఞా% రేవంత్ రెడ్డి పరిపాలనా పరంగా అద్భుతమైన ముందడుగు వేసినట్లే అనుకోవచ్చు. హైడ్రా విషయంలో రేవంత్ రెడ్డి ఎదుర్కొనే మొదటి సవాల్ రాజకీయ పరమైనదే. పార్టీలు మారి వచ్చిన దానం నాగేందర్, అరికెపూడి గాంధీ లాంటి శాసన సభ్యులు హైడ్రా సంస్థ పని తీరుపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. కొంతమంది అధికార పార్టీ నేతలు ఏకంగా హైడ్రా సంస్థ ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఆ సంస్థ ను రద్దు చేయమని నేరుగానే డిమాండ్ చేస్తున్నారు. అంతా రేవంత్ రెడ్డి కనుసన్నల్లోనే జరుగుతోందని తెలిసిన తరవాత కూడా వారు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారంటే%ఞా% తిరుగుబాటుకు సిద్ధమన సంకేతాలు పంపినట్లే. చాలా మంది రాజకీయ నేతలకు ఏ పార్టీ అధికారంలో ఉన్నా వారి పార్టీనే. ఎందుకంటే.. వారి పని ఈ అక్రమాలను .. కబ్జాలను కాపాడుకోవడమే. అందుకే అధికార పార్టీ ప్రజాప్రతినిధుల నుండి హైడ్రా సంస్థ తీవ్రమైన ఒత్తిడి ఎదుర్కొంటుంది. . పరిమితంగా అధికారాలు ఉండడంతో ప్రజా ప్రతినిదులు, కబ్జాకోరుల ఒత్తిడితో హైడ్రా సంస్థ అధికారులు ఉక్కిరిబిక్కిరి అయ్యే పరిస్థితి రాకుండా చూడాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డి మీదనే ఉంది. హైడ్రా సంస్థకు ప్రత్యేక చట్టం తేవడంతో పాటు ప్రత్యేక అధికారాలు కల్పించడం లేదా స్వయం ప్రతిపత్తి కల్పించినప్పుడే హైడ్రా నిర్భయంగా తమ బాధ్యతలు నిర్వహించగలరు. ఇలా నిధులు, విధులు, పవర్స్ కల్పించడం రేవంత్ రెడ్డి ఎదుర్కోనున్నరెండో సవాల్.దశాబ్దాల తప్పుల్ని ఒక్క సారే సరి చేయడం సాధ్యం కాదు కానీ !నిజానికి దశాబ్దాల పాటు జరిగిన తప్పుల్ని ఇలా బుల్ డోజర్లతో వెళ్లి కరెక్ట్ చేయడం సాధ్యమయ్యే పని కాదు. 44 ఏళ్ల క్రితం చెరువుల్ని ఇప్పుడు మళ్లీ యథాతథ స్థితికి తీసుకు రావాలంటే వేళ ఇళ్లను పడగొట్టాల్సి ఉంటుంది. కొన్ని వేల కుటుంబాలు రోడ్డున పడతాయి. వాటిని అమ్ముకున్న బిల్డర్లు బాగానే ఉంటారు. కొనుక్కున్న వారు మాత్రమే బాధితులు అవుతారు. అందుకే ఈ విషయంలో హైడ్రా వాస్తవిక దృక్పథంతో ముందుకు వెళ్లాల్సి ఉంది. ఎప్పుడే పదిహేను.. ఇరవై ఏళ్ల కిందట కట్టుకుంటే ఇప్పుడు అక్రమ కట్టడాలు అని కూల్చివేస్తమంటే ఎలా అని హైకోర్టుకూడా ప్రశ్నించింది. ఇన్నేళ్ల పాటు ఎవరూ పట్టించుకోకుండా.. ఇప్పుడు ఒక్క సారే వచ్చి కూల్చేస్తామంటే అది న్యాయసమ్మతం కూడా కాదు. అందుకే .. హైడ్రా.. కూల్చివేతల విషయంలో.. చెరువులని కాపాడే విషయంలో ఓ ప్రత్యేకమైన విధానాన్న అమలు చేసుకుని దానికి తగ్గట్లుగా వ్యవహరించాల్సి ఉంది. దశాబ్దాల పాటు చేసిన తప్పుల్ని ఇప్పటికిప్పుడు సరిదిద్దాలనుకోవడం కూడా అసాధారణమే. ఎన్నో అంశాలు ముడిపడి ఉంటాయి. ఈ విషయంలో గత పదేళ్ల కాలాన్ని టార్గెట్ గా పెట్టుకుని.. బఫర్ జోన్లు.. శిఖం భూముల్ని మొత్తం క్లియర్ చేస్తే చాలా వరకూ సమస్య పరిష్కారం అయ్యే అవకాశం ఉంది. ఈ విషయంలో రేవంత్ రెడ్డి కుటుంబీకులు బాధితులు అయినా సరే%ఞా% వదిలి పెట్టకుండా ముందుకు సాగితే అనుకున్న లక్ష్యం సిద్ధిస్తుంది.


## ఎన్ని కష్టాలెదురైనా పని పూర్తి చేస్తే హైదరాబాద్ చరిత్రలో రేవంత్‌కు ప్రత్యేక స్థానం !

సాధారణంగా ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఇలాంటి డ్రైవ్‌లు జరుగుతూ ఉంటాయి. మొదట్లో బుల్ డోజర్లకు చాలా పని పడుతుంది. తర్వాత అందరూ రాజీ పడిపోతారు. రేవంత్ రెడ్డి విషయంలో మాత్రం ప్రజలు అలా అనుకోవడం లేదు. ఆయన హైదరాబాద్‌కు ఏదో చేయాలని తపన పడుతున్నారని గట్టిగా నమ్ముతున్నారు. ఆయన వచ్చే ఐదేళ్ల కాలంలో అభివృద్ధి చేయకపోయినా పర్వాలేదు చెరువులు.. నాలా కబ్జాల నుంచి బయటపడేలా చేసి.. వానొచ్చినా.. వరదొచ్చినా ఏమీ మునగకుండా.. వచ్చిన నీరు వచ్చినట్లుగా కాలువల ద్వారా బయటకు వెళ్లిపోయే మార్గాన్ని సిద్ధం చేస్తే చాలు . ప్రజలు రేవంత్ రెడ్డిని నెత్త మీద పెట్టుకుంటారు. అయితే ఇది చిన్న విషయం కాదు.. ఇంకా చెప్పాలంటే అసాధారణమైన విషయం. రేవంత్ రెడ్డి మిగతా సీఎంల మాదిరిగా కాదని.. ఆసాధారణమైన పనులు చేయగల సీఎం అని.. నిరూపించుకుంటారని ఆశిద్దాం. ఈ క్రమంలో ఆయనకు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కోవచ్చు.. కానీ ప్రజలు ఆయన చిత్తశుద్ధిని నమ్మినంత కాలం ఆయన వెంటే ఉంటారు. ప్రజలు అంచనా వేసిన దాంట్లో సగం చేసినా ఆయనను%ఞా% హైదరాబాద్ పునర్నిర్మాణ నేతగా గుర్తుంచుకుంటార్ను. అందులో సందేహమే ఉండదు.

## సన్నీలియోన్: ఇంతందం వెనక

# అంత ఘాటు స్టోరి





నేడు బాలీవుడ్ తారలకు ధీటుగా అడల్ట్ ఇండస్ట్రీ నుంచి వచ్చి స్థిరపడిన మేటి ప్రతిభావంతురాలిగా నిరూపించుకుంది. టాప్ మోడల్ కం శృంగార నాయిక సన్నీలియోన్ లైఫ్ జర్నీ గురించి పరిచయం చేయాల్సిన పని లేదు. కానీ సన్నీలియోన్ జీవితంలో ఒకానొక దశలో నిరాశ, నిస్పృహలు, విజయాలు, అపజయాలు, చివరికి స్థిరమైన జీవితం కోసం పోరాటం ఇవన్నీ ఆశ్చర్యపరుస్తాయి. నేడు బాలీవుడ్ తారలకు ధీటుగా అడల్ట్ ఇండస్ట్రీ నుంచి వచ్చి స్థిరపడిన మేటి ప్రతిభావంతురాలిగా నిరూపించుకుంది. నటిగా, మోడల్ గా, ఎంటర్ ప్రెన్యూర్‌గా ఎదిగింది. సన్నీలియోన్ గతంలోకి వెళితే ఈ కథ ప్రతిసారీ కొత్తగా వింతగా అనిపించక మానదు. సన్నీలియోన్ భారతీయ సంతతికి చెందిన సినీనటి. తండ్రి టిబెట్ లో పుట్టిన సిక్కు మతస్థుడైనా ఆయన ఢిల్లీలో పెరిగాడు. ఈమె తల్లి హిమాచల్ ప్రదేశ్ వాస్తవ్యురాలు. 1981 మే 13 న జన్మించిన ఈమె అసలు పేరు కరేన్ మల్హోత్రా. ఈమె పుట్టక ముందే తల్లిదండ్రులు కెనడా దేశంలో స్థిరపడ్డారు. సన్నీలియోన్ చిన్నతనంలో పాటలు పాడటం, డాన్స్ చేయడం, హార్స్ రైడింగ్, కుక్క పిల్లలని ఇష్ట పడేది. చిన్నతనం నుండి సన్నీలియోన్ స్వేచ్ఛగానే పెరిగింది. పదకొండు ఏళ్ల వయసులో తన బాయ్ ఫ్రెండ్ తొలి ముద్దును రుచిచూసింది. పద్నాలుగేళ్ళ వయసులో నానమ్మ ఒత్తిడి మేరకు కుమార్తెను తీసుకొని తల్లిదండ్రులు కాలిఫోర్నియాకు వెళ్ళారు. పదహారేళ్ళ వయసులో తన బాయ్ ఫ్రెండ్ కు కన్యత్వాన్ని అర్పించిన సన్నీలియోన్ పద్దెనిమిదేళ్ళ వయసులో తాను బై సెక్సువల్ అని గుర్తించింది. కెనడా టు అమెరికా సన్నీలియోన్ ప్రయాణం ఆసక్తికరమైనది. యుక్తవయసుకు వచ్చిన సన్నీలియోన్ మోడల్ గా ఎదగాలనుకుంది. 1999 లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి పీడియాట్రిక్ నర్సుగా శిక్షణ తీసుకుంది. ఈ దశలో వివస్త్రణ అవుతూ నాట్యం చేసే మరో యువతి పరిచయమైంది. తన ద్వార్ జాన్ స్టెవెన్స్ అనే ఏజెంట్ పరిచయమయ్యాడు. అతని ద్వారా అడల్ట్ పత్రిక అయిన పెంట్ హౌస్ లో పనిచేసే -జె అలెన్- ను ముఖాముఖి కలిసిన తర్వాత అడల్ట్ ఇండస్ట్రీ పై అపోహలు తొలగిపోయాయి. క్రమేణా అడల్ట్ ప్రపంచానికి చేరువైంది. హై సొసైటి, స్వాంక్, లెగ్ వరల్డ్, హస్లర్, క్లబ ఇంటర్నేషనల్ వంటి అడల్ట్ పత్రికల్లో పూర్తి నగ్నంగా ఫోజులిచ్చింది. 2003 సంవత్సరానికి %-%పెంట్ హౌస్ పెట్ ఆఫ్ ది ఇయర్- అవార్డును గెల్చుకొంది. థమన్ 2005 లో నీలి చిత్ర పరిశ్రమలోకి ప్రవేశించి నటిగా ఎ.వి.యన్ అలల్ట్ ఇండస్ట్రీ అవార్డు సాధించింది. తర్వాత స్వయంగా ప్రొడక్షన్ కంపెనీ ప్రారంభించింది. తర్వాత అడల్ట్ పరిశ్రమను వదులుకునేందుకు ప్రయత్నించింది. 2011 లో జరిగిన బిగ్ బాస్ 5 వంటి రియాలిటీ షోలో పాల్గొన్న సన్నీలియోన్ బాలీవుడ్ నటిగా అవకాశం అందుకుంది. జిస్మ్ 2 ఈమె మొదటి హిందీ చిత్రం. సన్నీ లియోన్ నీలి చిత్రాలకు స్వస్తి చెప్పి బాలీవుడ్ సినిమా దర్శకురాలు, నిర్మాత అయిన పూజాభట్ నిర్మించిన జిస్మ్ 2 లో ప్రధాన ప్రాత పోషించింది. రాగిణి %వీమీ% 2 అనే మరో బాలీవుడ్ చిత్రంలో నటించింది. మంచు మనోజ్ హీరోగా నటించిన కరెంట్ తీగ అనే తెలుగు చిత్రంలో కూడా నటించింది. ఏక్ పహేలీ లీల, కుచ్ కుచ్ లోచా హై సహా పలు చిత్రాల్లో నటించింది. కండోం ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసడర్ గాను కనిపించిన సన్నీ శృంగార రస చిత్రాల నాయికగాను బాలీవుడ్ లో కనిపించింది. ఆరంభం అవమానాలను ఎదుర్కొన్న కాలక్రమేణా తన సత్తా చాటి అందరినీ పక్కకు నెట్టగలిగింది. ఇప్పుడు సన్నీ సుస్థిరమైన సంసార జీవనంలో కొనసాగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా సన్నీ లియోన్ కు మిలియన్లలో అభిమానులు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. సోషల్ మీడియాలలో తనను అనుసరించేవారి సంఖ్య అసంఖ్యాకంగా ఉంది.



## శ్రద్ధా బికినీ దెబ్బకు మూగవోయిన సెలయేరు

యోలో అంటూ సాగే పాటను తెలుగు వెర్షన్ పాడేందుకు డీఎస్పీ అవకాశం కల్పించాడని తెలిపింది చాలా కాలంగా చడీ చప్పుడు లేకుండా సైలెంట్ గా ఉంది శ్రద్ధా దాస్. అప్పట్లో -గుంటూరు టాకీస్-లో మాఫియా రాణిగా ఫన్ రైడ్ ఉన్న రోల్ తో ఆకట్టుకున్న ఈ బ్యూటీ ఆ తర్వాత చెప్పుకోదగ్గ సినిమాల్లో కనిపించలేదు. అయితే తెలుగు బుల్లితెరపైనా కొన్నాళ్ల పాటు కనిపించింది. కానీ ఇటీవల ఎందుకనో సినిమాల్లో ఆశించిన ఛాన్సుల్లేవ్. మొన్నటికి మొన్న సూర్య -కంగువ- కోసం ఒక పాట పాడి ఆశ్చర్యపరిచింది. అసలు ఈ అవకాశం ఎవరిచ్చారు? ఎలా వచ్చింది? అంటూ ఆరాలు తీశారు కొందరు. తనను పిలిచి డిఎస్పీ అవకాశం కల్పించాడంటూ శ్రద్ధా మురిపెంగా చెప్పుకుంది. యోలో అంటూ సాగే పాటను తెలుగు వెర్షన్ పాడేందుకు డీఎస్పీ అవకాశం కల్పించాడని తెలిపింది. పాట యావరేజ్ గానే ఉన్నా శ్రద్ధా హస్కీ వాయిస్ ఆకట్టుకుంది. శ్రద్ధా మునుముందు కూడా పాడతానని కూడా చెప్పింది. -హైదరాబాద్‌లోని డిఎస్పి కచేరీలో నేను ఎందుకు ప్రదర్శన ఇచ్చానో అని అందరూ ఆశ్చర్యపోయారు. కొద్ది రోజుల తర్వాత కంగువలో యోలో పాడింది నేనేనని ప్రజలు గ్రహించారు. నేను పాడటాన్ని ఇష్టపడ్డాను..సినిమాకు ఏదో ఒక విభాగంలో పని చేయడం చాలా ఇష్టం అని శ్రద్ధా చెప్పింది. శ్రద్ధతో పాటు డీఎస్పీ, సాగర్ కూడా ఈ పాట పాడారు. శివ దర్శకత్వం వహించిన కంగువ చిత్రాన్ని జ్ఞానవేల్ రాజా భారీ ఎత్తున నిర్మించారు. - థమన్ దశాబ్దం క్రితం తన కెరీర్‌ని ప్రారంభించిన శ్రద్ధా ఇప్పటికీ అవకాశాలొస్తున్నాయని కూడా తెలిపింది. భవిష్యత్తులో గాయనిగాను, మరిన్ని పాటలు పాడేందుకు ఇష్టపడతానని చెప్పింది. మరోవైపు శ్రద్ధా దాస్ వీలున్న ప్రతిసారీ వేడెక్కించే ఫోటోషూట్లతో మతులు చెడగొడుతోంది. తాజాగా శ్రద్ధా షేర్ చేసిన థీమ్ బేస్డ్ ఫోటోషూట్ యువతరంలో వైరల్ గా మారుతోంది. గలగల పారే సెలయేటి గట్టున సాలిడ్ రాక్ పై శ్రద్ధా మతి చెడే రీతిలో ఫోజులిచ్చింది. తనలోని గ్లామర్ యాంగిల్ ని ఎలివేట్ చేస్తూ బోల్డ్ అవతార్ ని ప్రెజెంట్ చేసింది. ముఖ్యంగా తన థై అందాలను దాచుకోకుండా బహిర్గతం చేసింది. బికినీ థై స్లిట్ దుస్తుల్లో అందాలు ఆరబోసింది. ఇది చూశాక.. సెలయేటి గట్టున గ్లామరస్ డాళ్ ఎవరో? అంటూ అభిమానులు దీనిపై కామెంట్లు చేస్తున్నారు.




## దేవిశ్రీ ఇంటెన్స్ బీజీఎమ్.. ఇంట్రెస్టింగ్ గా

# శేఖర్ కమ్ముల 'కుబేర' గ్లింప్స్!

ఇప్పటికే రిలీజైన ఈ మూవీ పోస్టర్లు, టైటిల్ గ్లింప్స్ కు ఆడియన్స్ నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది.నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్, కింగ్ అక్కినేని నాగార్జున కాంబినేషన్ లో తెరకెక్కుతోన్న క్రేజీ మల్టీస్టారర్ మూవీ "కుబేర". నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పటికే రిలీజైన ఈ మూవీ పోస్టర్లు, టైటిల్ గ్లింప్స్ కు ఆడియన్స్ నుంచి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ క్రమంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ బాబు ఈ సినిమా గ్లింప్స్ ను రిలీజ్ చేసి, చిత్ర బృందానికి బెస్ట్ విషెస్ అందజేశారు. ఒక్క డైలాగు కూడా లేకుండా 52 సెకండ్ల నిడివితో కట్ చేసిన ఈ గ్లింప్స్ 'కుబేర' వరల్డ్ లోకి తీసుకెళ్తుంది. ధనుష్ మురికివాడలలో నిరాడంబరమైన జీవితాన్ని గడుపుతున్న బిచ్చగాడి గెటప్ లో చేతిలో ఒక కుక్క పిల్లను పట్టుకొని నవ్వుతూ కనిపించడంతో ఈ వీడియో ప్రారంభం అవుతుంది. నాగార్జున ఏదో ఆలోచిస్తూ ముంబై బీచ్ లో నడుస్తూ, ఆ తర్వాత తన భార్యా కూతురితో సంతోషంగా గడుపుతూ కనిపించారు. బాలీవుడ్ నటుడు జిమ్ సర్భ్ ఒక బిలియనీర్ బిజినెస్ మ్యాన్ గా కనిపిస్తాడు. అలానే రష్మిక మందన్న మధ్యతరగతి యువతిగా కనిపించింది. చివర్లో ధనుష్ తెల్లని లుంగీ, చొక్కా ధరించి సంప్రదాయమైన లుక్ లో కనిపించడంతో ఈ వీడియో ఎండ్ అవుతుంది. 'కుబేర' గ్లింప్స్ లో ధనుష్, నాగ్, రష్మిక మందన్న, జిమ్ సర్భ్.. ఇలా మెయిన్ క్యారెక్టర్స్ అంతా ఇలా ఒకరి తర్వాత ఒకరు కనిపిస్తూ, పరిస్థితులకు తగ్గట్లుగా ఫేస్ లలో రకరకాల ఎక్స్ ప్రెషన్స్ చూపించారు. అందరూ జీవితంలో ఏదో అసంతృప్తితో పోరాడుతున్నట్లుగా, దేని కోసమో ఆరాటపడుతున్నట్లుగా కనిపించారు. కథేంటనేది రివీల్ చెయ్యకుండా, కథంతా డబ్బు చుట్టూనే తిరుగుతుందని హింట్ ఇస్తూ.. ప్రధాన పాత్రల క్యారక్టర్ ఆర్క్ పై దృష్టి సారించేలా 'కుబేర' గ్లింప్స్ ను కట్ చేసారు శేఖర్ కమ్ముల. సెన్సిబుల్ డైరెక్టర్ గా పేరున్న ఆయన.. ఈసారి మనుషులు, డబ్బుకు మధ్య నడిచే భావోద్వేగాలను తెర మీదకు తీసుకొస్తున్నట్లు అర్థమవుతోంది. తన గత చిత్రాలకు పూర్తి భిన్నమైన జోనర్ లో కమర్షియల్ బ్యాక్‌డ్రాప్‌లో వైవిధ్యమైన కథను చెప్పబోతున్నట్లు ఈ గ్లింప్స్ ను బట్టి తెలుస్తోంది.'కుబేర' గ్లింప్స్ లో దేవిశ్రీ ప్రసాద్ బ్యాగ్రౌండ్ స్కోర్ హైలైట్ గా నిలిచింది. పాత్రల్లోని ఎమోషన్స్ ను క్యారీ చేసేలా, ఇంటెన్స్ బీజీఎమ్ ను కంపోజ్ చేసారు డీఎస్పీ. ఎలాంటి డైలాగ్స్ లేకపోయినా, తన మ్యూజిక్ తో ఆ లోటు కనిపించకుండా కథలో లీనమయ్యేలా చేసారు. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రొడక్షన్ వాల్యూస్ రిచ్ గా ఉన్నాయి. మొత్తం మీద అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్, డ్రామా, విజువల్స్ కలయికగా వచ్చిన ఈ గ్లింప్స్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేస్తోంది. ఎలాంటి కథను చెప్పబోతున్నారో అనే ఆసక్తిని కలిగిస్తోంది. అందుకే ఒప్పుకున్నా - థమన్ శ్రీ వెంకటేశ్వర సినిమాస్ (ఆసియన్ గ్రూప్ యూనిట్), అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్స్ పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తమిళం, తెలుగు, హిందీలలో రూపొందుతున్న ఈ సినిమాని ఇతర ప్రధాన భాషల్లోనూ విడుదల చేయనున్నారు. రిలీజ్ ఎప్పుడనేది చెప్పలేదు కానీ, "కుబేర" మూవీ వచ్చే ఏడాది సమ్మర్ లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది.




## ఫస్ట్ సింగిల్ అప్డేట్.. 'బుజ్జి తల్లి' ప్రేమ కౌగిలిలో 'తండేల్' రాజు!

ఇటీవలే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసిన మేకర్స్.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి రెడీ అయ్యారు. యువ సామ్రాట్ అక్కినేని నాగ చైతన్య హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ "తండేల్". చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ లవ్ అండ్ యాక్షన్ డ్రామాలో నేచురల్ బ్యూటీ సాయి పల్లవి హీరోయిన్ గా నటించింది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, టైటిల్ గ్లింప్స్, టీజర్ లకు ఆడియన్స్ నుంచి అద్భుతమైన స్పందన లభించింది. ఇటీవలే రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసిన మేకర్స్.. మ్యూజికల్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి రెడీ అయ్యారు. తాజాగా ఫస్ట్ ఫస్ట్ సింగిల్ అప్డేట్ అందించారు. 'తండేల్' సినిమాలోని 'బుజ్జి తల్లి' అనే పాటను ఈ నెల నవంబర్‌లో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం ప్రకటించారు. ఈ సందర్భంగా 'ఇది మీ హృదయాలను తాకే ప్రేమ కెరటంలా ఉంటుంది' అంటూ ఓ బ్యూటిఫుల్ సాంగ్ పోస్టర్ ను పంచుకున్నారు. ఇందులో సాయి పల్లవి నాగ చైతన్యను ఆప్యాయంగా కౌగిలించుకుని కనిపిస్తోంది. చైతూ ఫేస్ కనిపించనప్పటికీ, ఈ ఫొటో ఇద్దరి మధ్య గాఢమైన ప్రేమ బంధాన్ని తెలియజేస్తోంది. ఇది హీరో హీరోయిన్ల మధ్య డీప్ ఎమోషనల్ కనెక్షన్ ను సూచిస్తోంది. 'తండేల్' మూవీకి నేషనల్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. 'బుజ్జి తల్లి' సాంగ్ కోసం ఒక బ్యూటిఫుల్ రొమాంటిక్ మెలోడీ ట్యూన్ ని కంపోజ్ చేసినట్లు తెలుస్తోంది. నవంబర్ 23న నాగచైతన్య బర్త్ డే స్పెషల్ గా ఫస్ట్ సింగిల్ ను రిలీజ్ చేసే అవకాశం ఉంది. ఆల్రెడీ బయటకు వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాకి మంచి బజ్ తెచ్చిపెట్టింది. డీఎస్పీ ఈ చిత్రానికి చార్ట్ బస్టర్ ఆల్బమ్ ఇచ్చారని, కచ్చితంగా సినిమా మ్యూజికల్ హిట్ అవుతుందని ఇన్సైడ్ టాక్ వినిపిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లాలోని డి. మచ్చిలేశం గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'తండేల్' సినిమా రూపొందుతోంది. ఇది లవ్, యాక్షన్, డ్రామా, అడ్రినలిన్ మూమెంట్స్ యొక్క అద్భుతమైన సమ్మేళనంగా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. 'లవ్ స్టోరీ' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాగచైతన్య - సాయి పల్లవి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. 'తండేల్' చిత్రాన్ని అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ పై బన్నీ వాస్ భారీ బడ్జెట్ తో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. శ్యామ్‌దత్ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్ గా వ్యవహరిస్తుండగా.. శ్రీనాగేంద్ర తంగాల ఆర్ట్ డైరెక్టర్ గా వర్క్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7వ తేదీన వరల్డ్ వైడ్ గా గ్రాండ్ గా థియేటర్లలో విడుదల చేయనున్నారు.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.